ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
మంగళవారం 30, జనవరి 2024 16 పేజీలు




## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల 2వ పేజీలో...



2 లో..

### మెగా ఫుడ్ పార్క్‌ను రైతులకు..

# అంకితం చేస్తాం

### అన్ని రైతు వేధికల్లో స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తాం
### మెగా ఫుడ్‌పార్క్‌లో మంత్రి తుమ్మల

సత్తుపల్లి, జనవరి 29,ప్రభాతవార్త : వ్యవసాయ ఆధారిత ప్రాంతాలుగా ఉన్న ఈ ప్రాంతాల్లో రైతులు అత్యధికంగా పండించే వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిండమే కాకుండా పంటలకు నష్టం జరగకుండా రైతుల ప్రయోజనం కోసం బుగ్గపాడులో మెగాఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ఈ ఫుడ్ పార్క్‌ను రైతులకు అంకింతం చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 60 ఎకరాల విస్తీర్ణంలో రూ. 70 కోట్లు వెచ్చించి కోల్డ్ స్టోరేజ్, ఫ్యాకహౌస్, వేర్ హౌస్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ తదితర బిల్డింగ్‌లను రైతులు పండించిన పంటలను ప్రాసెసింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన అధునాతన టెక్నాలజీ గల వాటిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డా. రాఘమయి దయానంద్, జారె ఆదినా రాయణతోపై యూనిట్ నిర్మించిన భవనాలను సోమవారం పరిశీలించారు.




2 లో..

### ప్రత్యేక అధికారుల నియామకానికి..

# హడావుడి!

ఖమ్మం, ప్రభాతవార్త : రేపటితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఎంత మాత్రం కనిపించడం లేదు. ప్రత్యేక అధికారుల నియామకానికి మొగ్గు చూపుతుంది. ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక అధికారుల జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నారు. ఇప్పటికే వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఎక్కడ చూసినా ప్రత్యేక అధికారుల వివరాలను తీసుకుని ప్రభుత్వానికి పంపిన చర్చ వినిపిస్తుంది. నేడు ప్రత్యేక అధికారుల పాలనకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

సర్పంచ్‌ల్లో ఆందోళన మొదలైంది. బకాయి పడిన బిల్లులు వచ్చేదెలా అని తలలు పట్టుకుంటున్నారు. పదవీ కాలం ముగిసిన అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో తమకు న్యాయం జరుగుతుందా? పెండింగ్ బిల్లులు వస్తాయా అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు ఎవరిని ప్రత్యేక అధికారిగా నియమించాలి? ఉద్యోగుల కేడర్, సెల్ నెంబర్ తదితర సమాచారాన్ని మండల స్థాయిలో అధికారులు సేకరించి జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వనికి పంపినట్లు

- అధికారులు జాబితాలను ప్రభుత్వానికి పంపిన కలెక్టర్లు
- ఉత్తర్వులు వెలువడే అవకాశం
- పెండింగ్ బిల్లులు చెల్లించాలంటున్న సర్పంచ్‌లు
- ఆందోళన చెందుతున్న సర్పంచ్‌లు

### కొత్తగూడెంలో డయాలసిస్ సెంటర్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరు

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వెల్లడి



8వ పేజీలో...



3వ పేజీలో...

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు..

# దుర్మరణం

ములకలపల్లి మండలం కంపగూడెం క్రాస్‌రోడ్ వద్ద ఘటన




2వ పేజీలో...

### రైస్ మిల్లర్లకు కలెక్టర్ డెడ్ లైన్

- 31లోగా సీఎంఆర్ రైస్ డెలీవరీకి చివరి గడువు
- గడువు పొడిగింపు ప్రసక్తే లేదు
- రైస్ మిల్లర్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ హెచ్చరిక

ఖమ్మం,జనవరి 29, ప్రభాతవార్త : నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలీవరీని సోమవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మిల్లర్లను సోమవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్‌లోని

# మెగా ఫుడ్ పార్క్‌ను రైతులకు అంకితం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

అనంతరం మెగా ఫుడ్ పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ 2016లో రూ. 70 కోట్ల అంచనా వ్యయంతో ఆనాడు నిర్మాణ పనులు చేపట్టామని, మౌలిక సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్, పరిపాలన భవనాల నిర్మాణాలు పూర్తయి యూనిట్ల ఏర్పాటుకు ప్రాథమిక వనరులు అన్ని సిద్దంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ఏడాది మామిడి, జీడిపప్పు పంటలను ప్రాసెసింగ్ చేయడానికి యల్లో అండ్ గ్రీన్ కంపెనీ సిద్దంగా ఉందని, అలాగే త్వరలో రైతులు పండించే వివిధ రకాల పంటలతో కూడా కూరగాయలు కూడా ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టనున్నామని తుమ్మల అన్నారు. రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటలకు సరైన స్టోరేజీ లేక పొలాల్లోనే చెడిపోతున్నాయని, ఫుడ్ పార్క్ ఏర్పాటైతే ఇక్కడ స్టోరేజి చేసి సంబంధిత ఉత్పత్తులు తయారు చేస్తారని దీంతో రైతులకు మేలు కలుగుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి పంట చేలో వృధా కాకుండా కోల్డ్ స్టోరేజ్ లేదా ఫుడ్ ప్రాసెసర్ యూనిట్‌కు ఎళ్లేలా చూడాలని, దీనితో రైతు పంటకు డిమాండ్‌తో పాటు నష్టం వాటిల్లకుండా ఉంటుందని మంత్రి



తుమ్మల అన్నారు. పంట పండించే రైతు కన్నీరు పెట్టకూడదని రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుడ్ ప్రాసెసింగ్ విషయమై కొన్ని కంపె నీలతో ఒప్పందం చేసుకున్నారని ఆయన అన్నారు. మన దేశం, మన రాష్ట్రం, మన జిల్లాల్లో గోద్రేజ్ కంపెనీతో ఒప్పందం చేసుకన్నట్లు, ఫామాయిల్ విత్తనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా ఇక్కడే తయారు చేసుకునే చర్యలు చేపట్టినట్లు తుమ్మల తెలిపారు. మెగా ఫుడ్ పార్క్‌ను వచ్చే నెలలో పరిశ్రమలశాఖ మంత్రి మరియు పరిశ్రమలశాఖ ఎండిని మెగా ఫుడ్ పార్క్ పరిశీలనకు తీసుకువస్తానని ఇంకా ఫుడ్ పార్క్‌లో ఏమైనా మిగిలిన పనులుంటే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12500 రైతు వేదికలు నిర్మించారని, అవన్నీ నిరుపయోగంగా ఉన్నాయని, రైతుల ప్రయోజనాల కోసం ఆ రైతు వేదికల్లో స్క్రీన్‌లు ఏర్పాటు చేసి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అ ధికారులు, ఆదర్శ రైతులతో రైతులు పండించే వివిధ రకాల పంటలపై వారు సలహాలు, సూచనలకై ఏర్పాటు చేయను న్నట్లు మంత్రి చెప్పారు. ఈ రైతు వేదికల్లో రైతులు పాల్గొని శాస్త్ర వేత్తలు మరియు వ్యవ సాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి రైతుల అనుమానాలు నివృత్తి చేసుకునే అవకాశం ఈ రైతు వేదిక ద్వారా కల్పించ నున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉందని, రైతులు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జొనల్ మేనేజర్ పవణ్ కుమార్, జిల్లా పరిశ్రమ అధికారి అజయ్ కుమార్, పరిశ్రమల శాఖ డిఇఇ స్మరత్‌చంద్ర, యల్లో అండ్ గ్రీన్ ఎండి కిరణ్ కుమార్, మేనేజర్ కమ్ కమిషనర్ సురేష్, కన్సల్టెంట్ శుభం, కల్లూరు ఆర్డీవో అశోక్ చంద్రవర్తి, ఏసిపి బొజ్జా రామానుజం, సిఐ టి, కిరణ్, ఎస్‌ఐలు కుష్ కుమార్, షాకీర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు చల్ల గుల్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి,బత్తుల భరత్, గోలి ఉషారాణి శ్రీనివా సరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పరిశ్రమల శాఖ జెఇ. శివకుమార్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల నియామకానికి హడావుడి!

**(మొదటి పేజీ తరువాయి..)**

సమాచారం. ఎక్కడ చూసినా ఇదే హడావిడి కనిపిస్తుంది. ప్రత్యేక అధికారులుగా నియామకం కాగానే గ్రామాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించాల్సి ఉంటుంది. సర్పంచ్‌ల నుండి పూర్తి రికార్డులను స్వాధీనం చేసుకోవాలి. ప్రత్యేక అధికారుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలన్నింటిని ప్రత్యేక అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రత్యేక అధికారులుగా ఎంపిడివోలు, పంచాయితీరాజ్‌శాఖ, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు, మండల పరిషత్ అధికారులు, తహసీ ల్దార్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వ్యవసాయశాఖ అధికారులు, డిప్యూటీ తహసీ ల్దార్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్‌లు, రెవిన్యూ ఇన్‌స్పె క్టర్లు, ఎంఈవోలు, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు, పశు వైద్యాధికారులు, గెజి టెడ్ హెడ్మాష్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, మం డల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్లను సైతం ప్రత్యేక అధికారులుగా నియమించే పనిలో ప్రభుత్వం ఉంది. పరిస్థితులను గమనిస్తే ఎన్నికలు మాత్రం ఇప్పుడు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. పదవీ కాలం గడువు దగ్గర పడతున్నా కొద్ది సర్పంచ్‌ల్లో టెన్షన మొదలైంది. ఇప్ప టికే గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిగావించారు. రెండేళ్లుగా బిల్లులు చెలిలచంకపోవంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామపం చాయితీభవనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు సెగ్రిగేషన్ షెడ్లు, క్రీడా మైదానాలు, సీసీ రోడ్లు మరెన్నో అబివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసిన సంగతి తెలిసందే. అప్పులు తెచ్చి పనులు చేయగా వడ్డీ పెరుగుతూ పోతుంది. బిల్లులు చెల్లించకపోతే వడ్డీ మరింత పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదురోకవాలిస వస్తుందని పలువురు సర్పంచ్‌లు వాపోతన్నారు. పదవీ కాలం పొడిగింపుపై నేటికీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో సర్పంచ్‌ల ఓఆందోళన పెరిగింది. ప్రత్యేక అధికారులు వస్తే బకాయి పడ్డ బిల్లులు చెల్లించడం కష్టసాధ్యమంటున్నారు. ఆదాయ వనరులు తక్కువగా ఉన్న గ్రామాల సర్పంచ్‌లు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఒక్కొకక గ్రామపంచాయితీలో రూ. 5-10 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్న ట్లు సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. బిల్లులు రాక తెచ్చిన అప్పుకు వడ్డీ చెల్లిం చలేక పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. పదవీ కాలం ముగుస్తున్న నేపధ్యంలో పె ండింగ్ బిల్లుల చెల్లింపు విషయమై సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్ శాఖ మంత్రిని కలిసి విన్నవించారు. బిల్లులు చెల్లిస్తామని ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. పదవీ కాలం ముగిసే లోపు బిల్లులు చెల్లిస్తే ఆ తరువాత ప్రత్యేక అధికారులను నియమించుకున్నప్పటికీ తమకు ఇబ్బంది లేదంటున్నారు. కొన్ని రోజులు నిధుల వ్యయంపై ఫ్రీజింగ్ పెట్టడంతో పెండింగ్ బిల్లులు మరింత పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామపంచాయితీల ఖాతాలలో జమ కావడంతో కొంత మేరకు సర్పంచ్‌లు ఉపశమనం పొందారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదవీ కాలం ముగియగానే పరిస్థితి ఏమిటా అని వాపో తున్నారు. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ ఎన్నికల కారణంగా గ్రామపం చాయితీలకు గ్రామపంచాయితీ ఎన్నికలు కూడా వాయిదా వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ప్రత్యేక అధికారుల నియామక హడావిడి స్పష్టం చేస్తుంది. బకాయి పడిన పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం ఏమి చేయనుందో వేచి చూడాలి.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష**

**ఖమ్మం, జనవరి 29, ప్రభాతవార్త :**
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సంబంధిత శాకల అదికారు లను సోమవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.... ఇంటర్మీడియట్ ద్వీతీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు, వోకేషనల్ మొదటి, 2వ సంవత్సరం విద్యా ర్థులకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ఫిబ్రవరి 1 నుండి 15వ తేదీ వరకు 76కేంద్రాలలో 2 సెషన్స్‌లో నిర్వహిం చడం జరుగుతుందని ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్షను ఫిబ్రవరి 16న ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 13,194మంది, వోకేషనల్ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం విద్యార్థులు 24, 2వ సంవత్సరం 2188మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ప్రతి ప్రైవేట్ కళాశాలలో డీవోలను, 4ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్ పరీక్షలకు హజరయ్యే విద్యా ర్థుల హాల్ టికెట్స్ ఆపితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లలో ఉన్న పరీక్ష తేదీలు సమయాలను పరిశీలిం చుకో వాలన్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ పరీక్షలకు ఫిబ్రవరి 16న ఆయా కళాశాలలో నిర్వహి స్తారన్నారు. ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూ స్ పరీక్ష ఫిబ్రవరి 17 ఉదయం 10గంటల నుండి మధ్యా హ్నం 1గంట వరకు నిర్వహించారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 16వరకు ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు నిర్వ హించబడ తాయన్నారు. దీనికి గాను జిల్లాలో 70పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగు తుంద న్నారు. ప్రథమ సంవ్తసరం 18,468మంది విద్యార్థులు, ద్వీతీయ సంవత్స రం 18,072 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమ లులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ షాపు లను మూసివేయాల న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సెల్ ఫోన్‌లు అనుమతి లేదని, ఎలక్ట్రానిక్ గ్యా డ్జెట్స్ అనుమతిం చబడవని ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించాల్సి ందిగా కలెక్టర్ తెలిపా రు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ డి మధు సూదన్‌నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖరశర్మ, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, ఏసీపీ ప్రసన్న కువ ార్, ఎస్టీ, ఎస్సీ, బీస గురుకులాల ఆర్సీవోలు, ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బి రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

**- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు**
**- జిల్లాలో మొదటి సంవత్సరంలో 10,200 మంది, ద్వితీయ సంవత్సరంలో 9277 మంది**
**- 16 పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాలు భద్రపర్చాము**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 29 – ప్రభాతవార్త:**
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యా లయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీ స్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డు తూ... వచ్చేనెల 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ పరీక్షలు జరగనున్నాయని, మొదటి సంవత్సరం 10,200 మంది, ద్వితీయ సంవత్సరంలో 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పా టు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాలను భద్ర పర్చనున్నట్లు చెప్పారు. 36 మంది అదనపు పరనయవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగిన మందులు అందజేయా లన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహిస్తూ సన్నద్ధం చేయాలని అన్నారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని అన్నారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బం దికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనరాణికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు రాంబాబు, మధుసూధన్ రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనరాణి, డీఆర్‌వో రవీంద్రనాథ్, డీపీవో రమాకాంత్, డీఎంహెచ్‌వో శిరీష పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లకు కలెక్టర్ డెడ్ లైన్

**(మొదటి పేజీ తరువాయి..)**

కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, మిల్లర్లతో సీఎంఆర్ రైస్ డెలివరీ పురోగతిపై కలెక్టర్ సమీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ నెల 31లోగా ఖరీఫ్ సీఎంఆర్ రైస్ డెలివరికీ చివరి గడువుగా ఇచ్చినట్లు తెలిపారు. పెండింగ్ సీఎంఆర్ రైస్ ఉన్న మిల్లుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గడుడు పొడిగింపు ప్రసక్తే ఉండదని, బుధవారం వరకు సమయమున్న పెండింగ్ ఉన్న మిల్లులన్ని మంగళవారం లోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 35రైల్ మిల్లుల నుండి ఇంకనూ 2245,032మెట్రిక్ టన్నుల (77 ఏసీకెలు) సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ఎప్సిఐ వారు లేబర్, అధికారులు బియ్యం స్వీకరణకు అందు బాటులో ఉండాలన్నారు. రైస్ ఆన్‌లోడ్, టోకెన్, పేపర్ వర్క్ పూర్తి చేయాలని, ఎక్కడ అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రేరియన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల (మహిళా) కొత్తగూడెం నందు 2024 -25 విద్యా సంవత్సరమునకు గాను తాత్కాలిక ప్రతిపాదికన పనిచేయుటకు లైబ్రేరియన్ (01) గిరిజన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, ఖమ్మం రీజియన్, గిరిజన గురుకుల విద్యాలయాలు ప్రాంతీయ సమన్వయాధికారి (ఎఫ్‌ఏసీ) తునికి వెంకటేశ్వరరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బోధన సిబ్బంది నియామకం పొందగోరు అభ్యర్థులు పీజీలో ఎంఎల్ ఐఎ స్సీ 55 శాతంతో పాటు నెట్/సెట్/ఎం.పీల్/పీహెచ్.డీ అర్హత కలిగి ఉండాలని, అట్టి అర్హతలు గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను సమర్పి ంచాల్సిందిగా తెలియజేశారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ ధరఖా స్తులను నకలు విద్యార్హతలు ధృశ పత్రాలతో జత పరిచి నేరుగా ఈ నెల 31వ తేదీ ఉదయం 10 గంటల నుండి తేదీ 04.02.2024 సాయం త్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అదికారి కార్యాలయం (గురుకులం) ఐటిడిఏ భద్రాచలం నందు కార్యాలయ పనిదినాలలో మాత్ర మే సమర్పించాలని కోరారు. ఈ ప్రకటన పూర్తిగా రద్దు పరుచుటకు ఐట ీడిఏ పీవో ప్రతీక్‌జైన్‌కు పూర్తి అధికారం కలదని వెల్లడించారు. వివరాలను 9949723291 నెంబర్‌లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# ఖమ్మం టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎసిబి దాడులు

## - చీటింగ్ కేసులో లంచం డిమాండ్- ఎసిబి కి చిక్కిన రైటర్ కోటేశ్వరరావు
## - రు.50 వేలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్ గా పట్టివేత- ఎసిబి డిఎస్పి రమేష్ వెల్లడి



క్రైమ్ ఖమ్మం, జనవరి 29:

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో అవినీతి నిరోధక శాఖ సోమవారం దాడులు నిర్వహించి ఓ హెడ్ కానిస్టేబుల్ రు.50 వేలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఎసిబి డిఎస్పి రమేష్ వెల్లడించిన వివరాలు ఇలా వున్నాయి. ఖమ్మం టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎసిబి దాడులు నిర్వహించారు. చీటింగ్ కేసులో తండ్రి పై కూతురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రైటర్ కోటేశ్వరరావు వారి వద్దనుండి డబ్బులు డిమాండ్ చేశారు. క్రైమ్ నెంబరు 41 ప్రకారం నోటీసు జారీ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన కోటేశ్వరరావు వ్యవహారశైలి పై బాధితులు ఎసిబి ని ఆశ్రయించారు. ఈ క్రమంలో రామారావు, విజయ్, విష్ణుల వద్ద నుండి కుటుంబ ఆస్తుల వివాదంలో హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు అవినీతికి పాల్పడ్డాడు. ఫిర్యాదుకు సంబంధించిన బాధితులు నోటీసు విషయమై హైకోర్టుకి కూడా వెళ్లారు పోలీస్‌స్టేషన్‌లో కోటేశ్వరరావుకు నగదు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు వెంటనే పట్టుకొని అట్టి నగదు, రైటర్ చేతులను సైంటిఫికల్‌గా వినియోగించిన ద్రావణం గులాబి రంగుగా మారడంతో అతను నిందితుడిగా గుర్తించారు. ఈ విషయమై ఎసిబి డిఎస్పి రమేష్ మాట్లాడుతూ చాలా నిబద్ధతో తమ శాఖ పనిచేస్తుందని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సర్వీసు చేయాలితప్ప లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాలని 24 గంటలు అందుబాటులో ఉంటామని వివరించారు.

# వైరాలో ఘనంగా జరిగిన ఉర్సు మహోత్సవాలు

## భారీగా హాజరైన భక్తులు

వైరా,జనవరి29,ప్రభాతవార్త:

వైరా బ్రాహ్మణపల్లిలో హాజరత్ సయ్యద్ యాకూబ్ షావలి ఉర్సు మహోత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఉర్సు మహోత్సవాలను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఆదివారం రాత్రి వారు ఖందిల్ ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్, ముళ్ళపాటి సీతారాములు, వార్డు కౌన్సిలర్ ఫణితి ఉషతో పాటు ఫణితి సైదులు, పలువురు ప్రముఖులు యాకూబ్‌షావలి దర్గాలో షేక్ అబ్దుల్‌రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రారనలు జరిగాయి. గత 26 సంవత్సరాలుగా వైరా బ్రాహ్మణపల్లిలో హాజరత్ సయ్యద్ యాకూబ్‌షావలి రహమతుల్లా అలే ఉర్సు మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ ఉర్సు మహోత్సవంలో పాల్గొంటుడటం విశేషం.





గంధం సమర్పణ ఈ నెల27వ తేదీ శనివారం జరగగా 28వ తేది ఆదివారం రాత్రి ఖందిల్ ప్రారంభోత్సవంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చాదర్ షేక్ జమాల్‌సాహెబ్ వారి ఇంటి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి షేక్ యాకూబ్‌అలి, అబ్దుల్ రెహమాన్ ఇంటి వద్ద ఉన్న దర్గాలో సమర్పించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులకు ఘనస్వాగతం పలికిన ఉర్సు మహోత్సవ కమిటీ సభ్యుల వారితో ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొని ఆ తర్వాత ఉర్సు మహోత్సవాలను వారితో ప్రారంభింపజేశారు. ఖందిల్ ఊరేగింపు రాత్రి 10.30 గంటలకు ప్రారంభమై సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు తిరిగి దర్గా వద్దకు చేరుకుంది. యాకూబ్‌షావలి ఉర్సు మహోత్సవాలు అత్యంత ఉత్సాహభరితంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆదివారం రాత్రి దర్గా వద్ద అన్నసమారాధన జరిగింది. ఈ ఉర్సు మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అనేక సుదూర ప్రాంతాల నుంచి కూడా హాజరయ్యారు. ఉర్సు మహోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న ఉర్సు మహోత్సవ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అతిథులు అభినందించారు.

## సత్తుపల్లి సిఐగా కిరణ్

సతుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:



సత్తుపల్లి సిఐగా టి. కిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన జె. మోహన్‌బాబు వరంగల్ డిఐజి కార్యాలయానికి బదిలీ చేశారు. ఈయన స్థానంలో భూపాలపల్లి జిల్లా మహదేవ్ పురం లో సిఐగా విధులు నిర్వహిస్తున్న టి.కిరణ్‌ను ఇక్కడకు బదిలీ చేశారు. ఈయన 2012- 14 లో వేంసూరు ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలతో ఆయనకు తత్సంబంధాలు ఉన్నాయి. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ మోహన్‌బాబు కేవలం 5 నెలల్లోనే బదిలీ కావడంపై పలువురు చర్చించుకుంటున్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్, గణేశుల రవి, కటికి కిరణ్, రామకృష్ణ, తాళ్ళ జోసెఫ్ పాల్గొన్నారు.

## చప్పగా సాగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త

మూడు నెలలకోసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం చప్పగా ముగిసింది. ప్రభుత్వం నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేకపోవడంతో సమావేశం చప్పగా సాగింది. మండల పరిషత్‌లకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రజాప్రతినిధులు కూడా అసంతృప్తితోనే ఉన్నారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి చేపట్టే పనులను తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సీహెచ్. సుభాషిణి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏఓ యండి. తాజుద్దీన్, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, పిఆర్ ఎఈ అశోక్, ప్రజాప్రతినిధులు కొమ్మినేని ప్రభాకర్‌రావు, రుద్రాక్ష బ్రహ్మం, అన్నెం కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రాగూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వైరా,జనవరి29,ప్రభాతవార్త:

స్థానిక ఠాగూర్ విద్యాలయంలో 2014-15 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలకు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో చాలా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు చంద్రశేఖర్, రామకృష్ణ, వేణు, నాగరాజు, రాంబాబు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




వైరా,జనవరి29,ప్రభాతవార్త:

వైరా మండలంలోని గొల్లెనపాడుకు చెందిన నిరుపేద కుటుంబానికి నరేష్‌కు క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం మంచి పరిణామం అని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కోదండ రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, రాయపూడి నారాయణరావు, జి.రామకృష్ణ, బండారు సరిత, ఎం.చంద్రశేఖర్, ఎం.హనుమంతరావు, వాణిశ్రీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ములకలపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కంపగూడెం క్రాస్‌రోడ్‌లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం పూసుగూడెం పంచాయతీ ఒడ్డురామవరం గ్రామానికి చెందిన పద్దం వంశీ(22), పద్దం విష్ణు(24) ఇద్దరు ద్విచక్రవాహనంపై ఆదివారం మండలంలోని రాజాపురం, ముత్యాలంపాడు గ్రామాల్లో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. అక్కడ అర్ధరాత్రి వరకు శుభకార్యంలో పాల్గొని సోమవారం తెల్లవారుజామున ఇంటికి బయలుదేరారు. కంపగూడెం క్రాస్‌రోడ్ సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ఈ సంఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రాజమౌళి తన సిబ్బందితో అక్కడకు చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కొడుకులు మృతిచెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోధనలతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.




# బెస్ట్ ప్రిన్సిపల్ దేవదాసుకు ఘన సన్మానం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*
భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రిన్సిపల్ ఎం.దేవదాసు బెస్ట్ ప్రిన్సిపాల్‌గా ఎంపికై గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు తీసుకున్న నేపథ్యంలో సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రిన్సిపల్ దేవదాసును ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. ప్రిన్సిపాల్ పాఠశాల, కళాశాల బాలికలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. తమ పాఠశాల, కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్‌కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సన్మాన గ్రహీన ప్రిన్సిపల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ .. పాఠశాల, కళాశాలకు చెందిన అధ్యాపకులు, అద్యాపకేతర బృందం



సమన్వయంతో వ్యవహరించి విద్యా ప్రగతికి దోహరం చేస్తున్నారని, విద్యార్థినిలు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ప్రశంసించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి ఈ అవార్డు అంకిత చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సీ.బసవకుమారి, ఎల్.సరస్వతి, సీనియర్ అధ్యాపకులు జోష్ణ, వసంతకుమారి, శారద, అరుణకుమారి, జగన్మోహిణి, జీవీఎల్, రాంబాబు, వీరభద్రం, తోటమళ్ల బాలయోగి, టీచర్స్ సరోజిని, ఝాన్సీ, సుజాత, దుర్గ, అకౌంటెంట్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::*



భద్రాచలం పట్టణంలోని చిన్నజీయర్ మఠంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశ్రాలలో 1969-71 ఇంటర్మీడియట్ మొదటి బ్యాచ్‌గా విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు సమీవేశమై పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు తమ అభిమానాన్ని చాటుకున్నారు. చిన్న నాటి సంఘటనలు అప్పటి ఆటలు, పాటలు గుర్తుచేసుకుని, మరలా విద్యార్థుల్లా మారిపోయి సంతోషంగా రోజంతా గడిపారు. విద్యనభ్యసించిన జూనియర్ కళాశాలను సందర్శించి వారు చదివిన గదులలో కూర్చిన పాత సృతులను నెమరవేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ భూపతిరావు, యార్లగడ్డ హనుమంతరావు, మలాది వెంకటరావు, కృష్ణబాబు, వెంకటనర్సయ్య, నాగభూషణం, సత్యనారాయణరెడ్డి, ఆంజనేయవర్మ, అప్పారావు, రమణరెడ్డి, కృష్ణకుమార్, సుబ్బారావు, శంకర్‌రావు, శ్రీధర్, వర్మ, రాజు, రాంబాబు, ఉదయ్‌భాస్కర్, ప్రభాకర్, పటేల్, పద్మజ, శారద, వెంకటమ్మ, విజయలక్ష్మి, సీత, మిగతా మిత్రులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి రూ.10వేల ఆర్థిక సహాయం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*
బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గ్రామానికి చెందిన జఖీరా బేగం అనే క్యాన్సర్ బాధితురాలికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతనందించింది. క్యాన్సర్‌తో జకిరా బేగం బాధపడుతుండగా ఆమె కుటుంబసభ్యులు ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేగేశ్న శ్రీనివాసరాజు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ క్రమంలో ఆయన ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చౌర్మన్ మంతెన రామరాజు దృష్టికి తీసుకెళ్ళారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ బాధితురాలికి రూ.10వేలు ఆర్థికసహాయం అందించాల్సిందిగా జిల్లా ప్రతినిధులకు సూచించారు. ఈ క్రమంలో బుధవారం క్యాన్సర్ బాధితురాలు ఖజీరాబేగంకు శాసనసభ్యుడు డా.తెల్లం వెంక్రటావు చేతులమీదుగా రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పరిటాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి యువతి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన మచ్చా షాధిక (20) అనే యువతి పురుగు మందు సేవించి మృతిచెందింది. భీమవరం గ్రామానికి చెందిన మచ్చా పుల్లయ్యకు ముగ్గురు సంతానం. అందులో చిన్న అమ్మాయి అయిన మృతురాలు సాధిక టీటీసీ పూర్తి చేసి భద్రాచలంలో కంప్యూటర్ విద్యను అభ్యసిస్తుంది. ఈ నెల 25వ తేదీన భద్రాచలం నుండి ఇంటికి వచ్చి ఏదో బాధలో ఉన్నట్లు ప్రవర్తిస్తూ ఎవరితో మాట్లాడకుండా ఉంటుందని, ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సాధిక పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండడాన్ని కుటుంబసభ్యులు గమనించి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాధిక మృతిచెందిందని వైద్యులు తెలిపారు. తన కూతురు చావుపై అనుమానం ఉందని, తన కూతురు మృతికి కారణాలు తెలుసుకుని తన కుటుంబానికి న్యాయం చేయాలని, మృతురాలి తండ్రి పుల్లయ్య దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్‌కు సన్మానం

*సారపాక, ప్రభాతవార్త :*



సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్‌కు ఇటీవల కాలంలో ప్రఖ్యాత శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి రాష్ట్ర స్థాయి ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు సాధించినందుకు గాను భద్రాచలంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల బీఎన్ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ .. బీఎన్ఆర్ నిరంతర శ్రమ జీవి అని, ప్రతి క్షణం విద్యార్థులతోనే గడుపుతూ ఉత్తమ కరస్పాండెంట్ అవార్డుకు నిజమైన అర్హులని అన్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఆర్ఎస్ మాట్లాడుతూ .. మనిషి సాధించిన విజయాలకు ఇటువంటి సన్మానాలు నూతన ఉత్సాహాన్ని అందిస్తాయని ఈ అవార్డు సాధించడం వలన మరింత పనిచేసి సారపాక పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు విద్యార్థులకు ఉన్నత విద్య వైపు నడిపించాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా యాజమాన్యానికి ధన్యవాదాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా కళాశాల యాజమాన్యం బ్రిలియంట్ విద్యాసంస్థల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*
ఎమ్మెల్సీ కోదండరాంను తన నివాసంలో తొలి దశ ఉద్యమకారుడు తిప్పన సిద్దులు, మలిదశ ఉద్యమకారుడు సాంబారెడ్డి, వంశీలు మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 250 గజాల ఇంటి స్థలం అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నాయకులను ఆదుకోవాలని కోదండరామ్‌కు మెమోరాండం అందజేశారు.



## కరాటే పోటీలలో రూపా స్కూల్ విద్యార్థి ప్రతిభ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



తెలంగాణ, ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రాల ఓపెన్ కరాటే పోటీలలో భద్రాచలం పట్టణంలోని రూపా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 2024 ఛాంపియన్‌గా నిలిచారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కరాటే పోటీలలో రూపా స్కూల్ విద్యార్థులైన భార్గవరాం తన ప్రతిభను చూపించి కరాటే పోటీలో ఛాంపియన్‌గా నిలిచి మొదట బహుమతిని అందుకున్నారు. అదేవిధంగా మరో విద్యార్థి నాగిని వర్ధన్ కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి 2024 ఛాంపియన్‌గా నిలిచాడు. రెండు రాష్ట్రాలలో చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ కరాటే పోటీలలో ఛాంపియన్‌గా నిలిచిన విద్యార్థులను రూపా స్కూల్ ఆవరణలో కనస్పాండెంట్ మునికేశవ్ అభినందించి మాట్లాడుతూ .. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని కోరారు. రూపా స్కూల్‌లో మొదటి నుండి విద్యతో పాటు క్రీడలకు, అలాగే సామాజిక సేవలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులలో దాడి ఉన్న క్రీడా నైపుణాన్ని వెలికి తీయడంలో ముందుంటున్నామని అన్నారు. గతంలో కూడా రూపా స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విషయాన్ని గుర్తుచేశారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూపా స్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజుపేటను సింగరేణి పునరావాస గ్రామంగా ప్రకటించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*
మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామాన్ని సింగరేణి పునరావాస గ్రామంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం రాజుపేట గ్రామంలో నిర్వాసితుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓపెన్ కాస్ట్ వల్ల గ్రామంలోని ప్రజలు కాలుష్యం భారిన పడి, దుమ్ము, ధూళి తట్టుకోలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సింగరేణి యాజమన్యాం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తక్షణమే పునరావాస గ్రామంగా రాజుపేటను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రేపాకుల శ్రీనివాస్, కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం సర్పంచులు అదృష్టం

**-టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పెద్దఎత్తున అభివృద్ధి -సర్పంచుల సన్మాన సభలో జడ్పి ఛైర్మన్ లింగాల**





*చింతకాని, జనవరి 29, ప్రభాతవార్త*

పల్లెల్లో ప్రజలకు సేవల చేయడం సర్పంచుల అధృష్టమని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పల్లె ప్రగతి, పల్లె ప్రణాళిక ద్వారా పల్లెలన్నింటిని అభివృద్ధి పెద్ద ఎత్తున చేసుకోవడం జరిగిందని, అటువంటి అభివృద్ధి చేసుకునే అవకాశం ప్రజలు మీకు కల్పించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. సర్పంచులందరూ ప్రజలకు అంకిత భావంతో పని చేసి ఎంతో శ్రమించారని అన్నారు. కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచులకు అభివృద్ధి చసే అవకాశం కల్పించారని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, పల్లెల్లో సిసి రోడ్లు, డంపింగ్ యార్డులు, రైతు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు రైతు వేదికలు, డ్రైనేజీల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి ఆ అభివృద్ధిని మీ చేతులు మీదుగా జరిగే అదృష్టాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇదేస్థాయిలో భవిష్యత్‌లో కూడా ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఈనెల 31న సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడంతో మండలంలో ఉన్న 26 మంది సర్పంచులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తెలురు శ్రీనివాసరావు, ఎంపిపి కోవూరు పూర్ణయ్య, జడ్పిటిసిలు తిరుపతి కిశోర్, వైస్ ఎంపిపి గురజాల హనుమంతరావు, ఎంపిఓ మల్లెల రవీంద్రప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# బీమా చేయండి-ధీమాగా ఉండండి

**-జీవితభీమా సంస్థలో అరగంటలో డెత్‌క్లైమ్ చెక్కు మంజూరి -సినియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు**



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి29,ప్రభాతవార్త*

జీవిత భీమా చేసి ధీమాగా ఉండాలని మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల జీవితభీమా పాలసి తీసుకున్న వ్యక్తి మరణించగా సోమవారం మహబూబాబాద్ జీవితభీమా సంస్థ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ధరఖాస్తు చేసుకున్న నామినికి అరగంటలోనే చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెత్‌క్లైమ్‌ల పరిష్కారంలో దేశంలోనే జీవితభీమా సంస్థ మొదటిస్థానంలో ఉందన్నారు. ఎల్.ఐ.సికి ధీటుగా అనేక ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని ఎన్ని సంస్థలు వచ్చిన ఎల్.ఐ.సి సంస్థ చెక్కుచెదరలేదన్నారు. కొన్నిసంస్థలు డెత్‌క్లైమ్ వస్తే వాటిని ఎలా తిరస్కరించాలనే అనేక రకాల కారణాలు చెప్పి వాటిని తిరస్కరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. జీవితభీమాలో పెట్టిన ప్రతి రూపాయకు జవాబుదారిగా సంస్థ పనిచేస్తుందని వారి సొమ్ముకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తుందన్నారు. పాలసీదారుడు డబ్బులు కట్టి మరిచిపోయానా పాలసి గడువు పూర్తి అయిన తర్వాత అట్టి సొమ్మును వారి ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ఇలాంటి నమ్మకమైన సంస్థలో ప్రతి ఒక్కరు పెట్టుబడి పెట్టి నిశ్చితంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎజెంట్ బెల్లంకొండ శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాల నుండి పాలసీలు చేస్తూ వారికి అండగా ఉంటూ ఏ అవసరం వచ్చినా నేనున్నాను అంటూ పాలసీదారులకు నమ్మకం కలిగిస్తూ వారి కుటుంబాలకు జీవితభీమా తరుపున భరోస కల్పిస్తున్నాడన్నారు. డెత్ క్లైమ్ మంజూరిలో సహకరించిన పిఎస్ ఎవో పులి హన్మంతు, హెచ్‌జిఎ మంగ్యలను ప్రత్యేక అభినందించారు. అనంతరం డెత్‌క్లైమ్ బాధితురాలు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులు అడిగితేనే అనేక రకాల పత్రాలు తీసుకరావాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేసే ఈ రోజుల్లో డెత్‌క్లైబ్ ధరఖాస్తు ఫారం ఇచ్చిన అరగంటలోనే చెక్కును అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. మా ఎజెంట్ బెల్లంకొండ శ్రీనివాస్ పాలసీ తీసుకున్న రోజు నుండి ప్రతి యెటా క్రమం తప్పకుండా పదెపదె మీ పాలసీ గడువు వచ్చింది డబ్బులు చెల్లించాలని ఇంటికి వచ్చి చెప్పేవారని వారి చెప్పినట్లు మేము చేయడం ద్వారా ఈ రోజు మా కుటుంబానికి జీవితభీమా సంస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని సంస్థకు, ఎజెంట్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## ఆంగ్లభాషతోనే ఉజ్వల భవిష్యత్తు

*మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త*


నేటి ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్లభాషతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మరిపెడ ఎంపిడివో ధన్‌సింగ్ అన్నారు. సోమవారం ముస్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్పెల్ విజార్డ్ ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రటరీ భయ్యాగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్టా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులు ఆంగ్లభాష ఉన్నతికి ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. ఈ రోజుల్లో ఇంగ్లీష్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని అలాంటి ఇంగ్లీష్ సబ్జెక్టును ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పెంపొందించడం కోసం కృషిచేస్తున్న ఎల్టా కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఆంగ్లం అభివృద్ధి చేసుకున్నట్లైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అన్ని పోటీ పరీక్షల్లో విజయం సాదించి ఉన్నతస్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం రామచంద్రు, మంగు, ఎల్టా జిల్లా జాయింట్ సెక్రటరీ భూమా వెంకటేశ్వర్లు, మండల కన్వినర్ మంగు, గైడ్ టీచర్‌లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# మానుకోట పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి

*కురవి,జనవరి29,ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ నాకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ఉపాధ్యక్షుడు మాలోతు నెహ్రూనాయక్ కోరారు. సోమవారం సంబందిత ధరఖాస్తును జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ కోసం ఆహర్నిశలు కృషిచేశానని అన్నారు. పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈయన వెంట అయ్యప్పరెడ్డి ఉన్నారు.




## కస్తూరి బా కళాశాలలో బోరు ప్రారంభం



*బోనకల్, జనవరి 29, ప్రభాతవార్త*

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కస్తూరి బా బాలికల విద్యాలయంలో బోరుబావి వేయించారు. సోమవారం ఈ బోరుబావిని స్థానిక పిహెచ్‌సి డాక్టర్ స్రవంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, జాన్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీల లెక్కింపు



*కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణలో సోమవారం లెక్కించారు. ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, ఛైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావుల సమక్షంలో లెక్కించారు. అనంతరం రూ. 27,562లు ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు బాచిమంచి పుల్లయ్యశర్మ, సిబ్బంది, భక్తులు తోటకూరి సత్యమయ్య, గుడవర్తి శంకరయ్య, ఉమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో కస్తూర్భాకు పతకాల పంట



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 29, ప్రభాతవార్త*

ఆటలలో బాలురకు ధీటుగా బాలికలు కూడా తామేమీ తక్కువ కాదని నిరూపిస్తున్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా కొత్తగూడెంలో ఆదివారం జరిగిన ఉమ్మడి రాష్ట్రాల " ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 " లో అన్నపురెడ్డిపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు పతకాలు పంట పండించారు. పాఠశాల నుండి 30 మంది విద్యార్థినిలు ఈ పోటీలలో పాల్గొని " 23 బంగారు, 3 రజత, 4 కాంశ్య " పతకాలను సాధించారు. ఎక్కువ బంగారు పతకాలు సాధించిన కారణంగా " ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ " ను కూడా కైవసం చేసుకోవటం జరిగిందని పాఠశాల ప్రత్యేకాధికారి కవిత తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలికలకు ఆత్మరక్షణ కొరకు శిక్షణ ఇచ్చి ఉమ్మడి రాష్ట్రాలలో పాఠశాల పేరు ప్రఖ్యాతులను ఇనుమడింప చేసిన పవన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థినిలను ఆమె అభినందించారు.




## విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 29 - ప్రభాతవార్త:



విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదని, నూతన ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి నూతన కలెక్టరేట్ భవనం వరకు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంద్ర భూపేందర్, భయ్యా అభిమన్యు, సందీప్, అభిమిత్ర, మంద నాగకృష్ణ, యశ్వంత్, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

## మండలస్థాయి ఎల్టా పోటీ పరీక్షలు విజయవంతం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 29 - ప్రభాతవార్త:



ఎల్టా - ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించిన పోటీలు విజయవంతంగా జరిగాయని జిల్లా కో ఆర్డినేటర్ దస్తగిరి తెలిపారు. మండల స్థాయి పోటీ పరీక్షలను బాబూక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎల్టా మండల కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీల్లో మండల స్థాయి విజేతలు పాల్గొంటారని అన్నారు. కృష్ణవేణి, జానకీదేవి, చందర్‌రావు, సౌందర్యలు పాల్గొన్నారు.

## ముగిసిన భద్రాద్రి బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 29 - ప్రభాతవార్త:

భద్రాద్రి జిల్లా బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 27, 28 తేదీల్లో జరిగాయి. రామవరం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈ పోటీలు జరుగగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో వరుణ్, గౌతమ్, ద్వితీయ స్థానంలో సంతోష్, శేఖేంద్ర, మూడవ స్థానంలో బోస్ అండ్ అఖిల్, నాల్గవ స్థానంలో ఆనంద్, సాయికిరణ్‌లు నిలిచారు. చివరిరోజు పోటీలను జెడ్పీ చైర్మన్ పాల్గొని పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు.



## లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

కొత్తగూడెం క్రైం, జనవరి 29 - ప్రభాతవార్త:




జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, ప్రతీ ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, లైసెన్సు కలిగి ఉండాలని, లారీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కరింగ్ ఉండాలని అన్నారు. రాత్రి సమయాల్లో వాహనాలను అతివేగంగా నడపవద్దని సూచించారు. రోడ్డుపై ఇతరులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్‌టౌన్, టూటౌన్ సీఐలు కరుణాకర్, రమేష్‌కుమార్‌లతో పాటు ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ భూములు కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలం వెంకటేశ్వరకాలనీ గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ ఆధీనంలోని ఎస్సీ కార్పోరేషన్ భూములు ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వం 1985లో కొత్తగూడెం మండలం చుంచుపల్లి పంచాయతీలో 24 ఎస్సీ దళిత కుటుంబాలకు కేటాయించారు. మొత్తం ఆరున్నర ఎకరాల భూమిని ఎస్సీ కుటుంబాలకు పట్టా కూడా మంజూరు చేసి ఆ భూముల్లో కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసి కోళ్లను ప్రభుత్వం ద్వారా ఇచ్చి దళిత కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దోహదపడానదరు. అలా కొన్ని రోజులు గడిచిన తర్వాత కోళ్ల ఫారాలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఎస్సీ కార్పోరేషన్ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు, రియల్టర్లు ఆ భూములలో ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయించడానికి ప్రయత్నించుచున్నారన్నారు. ఆ భూములను అర్హులైన వారికి అందేలా చూడాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఐఎన్‌టీయూసీ కమిటీల ఎన్నిక పారదర్శకంగా జరిగాయి

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:



ఐఎన్‌టీయూసీ కమిటీల ఎన్నికలు పారదర్శకంగా జరిగాయి. రుద్రంపూర్‌లో ఏర్పాటు చేసిన ఐఎన్‌టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ... గత నెలలో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ గెలుపునకు విశేష కృషి చేసిన నాయకులకే ఏరియా నాయకత్వ బాధ్యతలను అప్పజెప్పడం జరిగిందని అన్నారు. ఆలిండియా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కమిటీల ఎన్నిక పారదర్శకంగా జరిగిందని అన్నారు. గోపు కుమారస్వామి, మోహన్‌రెడ్డి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, భీముడు, కుమారస్వామి, నరసింహారావు, కొప్పుల కుమార్, వీరస్వామి, రమేష్, మిత్రులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మెంబర్‌కు సన్మానం

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:



టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు పుట్టినరోజు సందర్భంగా బత్తిని రాజశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించారు. సుజాతనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో శెట్టి రాజు, నర్సింగరావు, వేణు, అబ్బాస్, శ్రీకాంత్, కార్తీక్, శ్రీరాం, గరీబ్‌పేట కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఓ వెంకటేశ్వరరావుకు సన్మానం

పినపాక, జనవరి 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేసినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వెంకటేశ్వరరావును పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు మిత్రులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి గుమ్మడి గాంధీ అధ్యక్షతన ఎంపిఓ వెంకటేశ్వరరావుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఎంపిఓ వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమన్నారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న ఎంపిఓకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గత కొంతకాలంగా పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సత్వర పరిష్కారానికి పలు శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించే విధానం అభినందనీయమన్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నర్సింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలు సేవలు అందించడంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు సఫలీకృతులు అయ్యారని అన్నారు. ఎంపిటిసిల సంఘం మండలాధ్యక్షులు చింతపంటి సత్యం మాట్లాడుతూ ఎంపిఓ వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలోఎంపిఓ వెంకటేశ్వరరావును శాలువాతో సన్మానించారు. మండల సీనియర్ జర్నలిస్టులు తోట గంగాధర్, సనప భరత్, శ్రీరాం బృహస్పతి, సత్రపల్లి సారయ్య ఆధ్వర్యంలో ఎంపిఓను సన్మానించారు. అనంతరం ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను అందించిన సేవలను గుర్తించి జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తనకు సహకరించిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సూరిటెండెంట్ శ్రీనివాసరావు, ఎంపిటిసి శేఖర్, సర్పంచ్‌లు గొగ్గల నాగేశ్వరరావు, తోలెం కళ్యాణి, కొరస కృష్ణం రాజు, నాగభూషణం, మహేష్, సునీల్, ఈసం భవతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సుజ్ఞానపురం గ్రామంలో చోరీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని మారుమూల గ్రామమైన సుజ్ఞానపురం గ్రామంలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. ఆ గ్రామానికి చెందిన భూక్యా సోమ్లా అనే వ్యక్తికి చెందిన ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి బీరువాలో దాచి ఉంచిన సుమారు రూ.1లక్ష 10వేల నగదును అపహరించారు. బాధితుడు తన కుటుంబసభ్యులతో కలిసి అశ్వాపురం గ్రామంలో సమీప బంధువుల ఇంటికి వెళ్ళాడు. తిరిగి సోమవారం ఇంటికి చేరుకోగా ఇంట్లో బీరువా తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించారు. బీరువాలో దాచి ఉంచిన సొమ్ము అపహరణకు గురైందని గుర్తించి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో దుమ్ముగూడెం పోలీసులు సంఘటన స్థలం వద్దకు వెళ్ళి పరిశీలించారు.

## ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

చం(ద్రుగొండ, జనవరి 29 - (ప్రభాతవార్త:



జెడ్పీహెచ్ఎస్ రేపల్లెవాడ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న టీచర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం సంజీవరావు వీడ్కోలు మహాసభ, కొత్తగా వచ్చిన కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణకు స్వాగతం పలికారు. ఎంఈవో సత్యనారాయణ పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులు, పీఆర్సీలు పాల్గొన్నారు.

## లంకాకు ఘన సన్మానం

చం(ద్రుగొండ, జనవరి 29 - (ప్రభాతవార్త:



ఇటీవల మున్నూరుకాపు సంఘం ఉద్యోగ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన గానుగపాడు సొసైటీ సీఈవో లంకా నరసింహారావుకు తిప్పనపల్లి మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు రామిశెట్టి సైదయ్య, ఎలగల మధు, జ్యోతి దుర్గయ్య, అంచ సత్యనారాయణ, క్రాంతికుమార్, ఆకుల లక్ష్మీనారాయణ, అంచ అప్పారావు, యాకయ్య, శ్రీను, పుసుపులేటి నాగరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, శ్రీను, బాలప్రసాద్, సాయి భాస్కర్, పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా గోపాలరావు

జూలూరుపాడు, జనవరి 29 - (ప్రభాతవార్త:



తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ అనుబంధ) రాష్ట్ర కార్యదర్శిగా మండలానికి చెందిన ఏదులాపురం గోపాలరావు ఎన్నికైనట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంగా జరిగిన రాష్ట్ర మహాసభల్లో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యంల సమక్షంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వేణుగోపాలస్వామి చైర్మన్‌గా ఎంపిక చేసిన సందర్భంగా సన్మానం

జూలూరుపాడు, ఫిబ్రవరి 29 - (ప్రబాతవార్త:



మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన రైతులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఓబీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావులు మర్యాద పూర్వకంగా కలిసి అల్లడి నరసింహారావుకు సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్‌గా ఎంపిక చేసిన సందర్భంగా సన్మానించారు. కాకర్ల గ్రామంలో లో ఓల్టేజీ సమస్య వల్ల మోటార్లు కాలిపోతున్నాయని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించి కాకర్ల నరగామంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

## రజాక్‌ను అభినందించిన ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు

కొత్తగూడెం, జనవరి 29 - (ప్రభాతవార్త:



ఏరియా వర్క్‌షాప్‌లో ఐఎన్‌టీయూసీ పిట్ కమిటీ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎండీ రజాక్‌ను నియమించిన సందర్భంగా ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేశారు. ఏరియా వర్క్‌షాప్‌లో స్వీట్లు పంచడం జరిగింది. రాజక్‌ను వైస్ ప్రెసిడెంట్‌గా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆలిండియా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్, త్యాగరాజన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తార్‌పాషా, చందులాల్, పీఆర్సీ రెడ్డి, ఖాజాపాషా, కొప్పుల కుమార్, రామకృష్ణ, నరసింహారావు, సముద్రాల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, సమ్మయ్య, టీఆర్ఎస్ రాజు, బాబుద్దీన్, గోపాల్, నరేష్,ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 29 - (ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండల సర్వసభ్య సమావేశం మండలంలోని లోతువాగు రైతువేదికలో ఎంపీపీ భూక్యా సోనా ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని పలు విషయాలపై మాట్లాడారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పీఆర్ ఏఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీశాఖ, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గొల్లకురుములు

ములకలపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో గొల్ల కురుమలు గొర్రెల కోసం డీడీలు తీసి ఏళ్లు గడవడం వల్ల అధిక వడ్డీలు కడుతున్నారని ఎమ్మెల్యే జారె ఆదినారాయణను సోమవారం ప్రజాప్రతినిధులు గొల్లకురుమలతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అశ్వారావుపేటలో 1320 మంది డీడీలు కట్టినవారు ఉన్నారని చెప్పడంతో కలెక్టర్‌ను కలిసి సమస్య వివరించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రామచంద్రాపురం సర్పంచ్ సున్నం సుధాకర్, మాజీ ఎంపీటీసీ జుబ్బూరి అక్కులు, ములకలపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అచ్చన వెంకటేశ్వర్లు, అచ్చన రాంబాబు, గొల్ల కురుమలు పాల్గొన్నారు.






## సర్వసభ్య సమావేశంలో జెడ్పీచైర్మన్‌కు సన్మానం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 29 - (ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భూక్యా సోనా అధ్యక్షతన లోతువాగు రైతువేదికలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావును ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతనంగా జెడ్పీ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఎంపీటీసీలు శిరీష, భద్రమ్మ, బాబురావు, సర్పంచ్‌లు తాటి పద్మ, భూక్యా పద్మ, కవిత, అనూష, నరేష్, గ్లోబల్, చంద్రశేఖర్, అధికారులు ఎంపీడీవో రమేష్, సూపరింటెండెంట్ అంకుబాబు, సీడీపీవో కనకదుర్గ, ఏఈలు రఘు రామయ్య, సేవాలాల్, వెంకటస్వామి, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యదర్శిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ములకలపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :



మండల పరిధిలోని జగన్నాధపురం కార్యదర్శి షేక్ ఇబ్రహీం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ కార్యదర్శిగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు, సురభి రాజేష్‌లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సమస్యలపై కార్యదర్శి స్పందిస్తున్న తీరు అభినందనీయమని, ఆయన చేసిన పనులకే ఉత్తమ కార్యదర్శి అవార్డు రావడం జరిగిందన్నారు. నాయకులు షేక్ షఫీ, కాగితాల రంగారావు, ఎస్సీ సెల్ నాయకులు పిడియాల వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే జారె అభిమానులు, ఎండి.సబ్బీర్, అడపా సంపత్, మహేష్‌లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి : ఎస్సై

ములకలపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఎస్సై రాజమౌళి అన్నారు. గుడ్‌షప్పర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, సెల్‌ఫోన్ వాడకంపై సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడుకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్ వాడకం అవసరం మేరకే వాడాలని, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ డీపీల్లో పర్సనల్ ఫోటోలను ఉంచకూడదని సూచించారు. ఇలాంటి వాటి వల్ల అనర్థాలు జరిగే ప్రమాదం ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ నిర్మల, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో డయాలసిస్ సెంటర్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరు

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వెల్లడి**

**కొత్తగూడెం, జనవరి 29 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలను మంజూరి చేశారు. వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ జబ్బుతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చే బాధితులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ప్రస్తుతం కేవలం ఐదు బెడ్స్ మాత్రమే ఉండటంతో తక్షణ వైద్యం పొందాల్సిన బాధితులు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు విడుస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రకారం వరుస క్రమంలో ఉన్న వారు చికిత్స



పొందాలంటే ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో ఒకరు చనిపోతే తప్ప మరొకరికి అవకాశం దొరకడం లేదు. ఈ విషయమై ఇటీవల కొందరు డయాలసిస్ అవసరమైన కిడ్నీ బాధితులు ఎంపీ వద్దిరాజును కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే స్పందించిన ఆయన ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామితో మాట్లాడి డయాలసిస్ సేవలు మెరుగు పరిచేందుకు మరికొంత మందికి తక్షణ వైద్యం అందేందుకు అవసరమైన పనులతో కూడిన ఎస్టిమేషన్ అందజేయాలని కోరారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారసేవ్యామి అందించిన ఎస్టిమేషన్ అనుసరించి తన ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరీ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్రకు కిడ్నీ జబ్బు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



పరిశీలిస్తున్న అటవీ అధికారులు..

## చంద్రుగొండ మండలంలో ఎలుగుబంటి కలకలం

**చంద్రుగొండ, జనవరి 29 – ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు రామారావుపై ఎలుగుబంటి దాడి చేసిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు రామారావు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న చెరువుకట్టపై ప్రతీ రోజు లాగానే వాకింగ్‌కు వెళ్లి వస్తున్న క్రమంలో సోమవారం చెరువు కట్ట సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద పొదల్లో నుంచి ఒక్కసారిగా



దాడిలో గాయపడిన రామారావు..

మీదపడి ఎలుగుబంటి దాటి చేయడంతో తలకు, చేతికి, కాలుకు గాయాలు కావడంతో అక్కడే స్పృహతప్పి పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత తేరుకొని ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు హుటాహుటిన విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రామారావు పరిస్థితి నిలకడగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్రమత్తమైన ఫారెస్టు అండ్ పోలీసు అధికారులు రామారావుపై ఎలుగుబంటి దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదంటూ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని మూగ జీవులను వేటాడకూడదని, విద్యుత్ కానీ, ఉచ్చులు కానీ పెట్టి అటవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు ఉంటాయని ప్రజలకు అడవి జంతువులు కనపడితే సంబంధిత అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ ఎల్లయ్య తెలిపారు.



## కరాటే పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**పాల్వంచ అర్బన్, జనవరి 29 – ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ నెల 28వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాల ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024 పోటీలు కొత్తగూడెంలో జరిగాయి. ఈ పోటీల్లో పాల్వంచ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఓవరాల్ ట్రోఫీ కూడా సాధించారని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్‌తో పాటు ఇంచార్జి వర్ధిని, కరాటే మాస్టర్ పవన్, పీఈటీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి



**-అద్దె భవనాల వివరాల నివేదిక అందజేయాలి**

**-మణుగూరు ప్రజాభవన్‌లో ఐసీడీఎస్ అధికారులతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29**

పిల్లలకు, తల్లులకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక నియోజకవర్గంలోని ఐసీడీఎస్ అధికారులతో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మినీ అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకు ఒదన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా మినీ అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేయడంతో 164 కేంద్రాలకుపైగా ప్రయోజనం కలిగిందన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల నివేదికను వెంటనే అందజే యాలన్నారు. ఆయా కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లకు అప్‌గ్రేడ్ ధృవపత్రాలను అందజేశారు. తొలుత అంగన్‌వాడీ కేంద్రం లోని వసతులు, సౌకర్యాలు, అద్దెభవ నాలు, సొంత భవనాల వివరాలతోపాటు ప్రతి నెల అందుతున్న గుండ్లు, నూనె, పాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారుల ఆద్వర్య ంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారి విజేత, సీడీపీవోలు జయలక్ష్మి, తారా, సీతారామ, సలోని, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**-మణుగూరు ప్రజాభవన్‌లో పీఆర్ అధికారులతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :**

పినపాక మండలంలోని దేవనగరం నుండి మద్దులగూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో పంచాయతీ రాజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ అర్బన్, జనవరి 29 – ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురంలో ఉన్న పెద్దమ్మతల్లిని దర్శించుకోగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, సర్పంచ్ బానోత్ అనీత, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, వీసంశెట్టి శ్రీను, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, గంధం సతీష్, బానోత్ బాలాజీ, దయాకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, అంబికా రెడ్డి, కొమ్ము చారీ, బ్రహ్మచారీ, రామా, ఉప సర్పంచ్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్‌సురభి**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆదర్శ్‌సురభి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు రాగా ఆ కంప్లైంట్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఇంతకుముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా ఫిర్యాదులు పరిషాన్కరం కానివి ఉంటే త్వరగా వాటిని పరిష్కరించాలని అధికారులతో అన్నారు.






# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



జాతీయ స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనచోదకులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో సోమవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. డ్రైవర్‌లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గర చూపు, దూరపు చూపు లోపాలు ఉంటే కంటి వైద్యులను సంప్రదించాలని కోరారు. డ్రైవర్‌లకు కంటి చూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకుని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్‌లు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ .. వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృతువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షణ తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం, అతివేగం తగదని, వాహనాలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్‌లపై వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్, అదేవిధంగా కారు నడిపే సమయంలో సీల్డ్‌బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు వెంకన్న, శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.




## గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ఖమ్మం అర్బన్ పరిధిలో గల టేకులపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలోని సుమారు 750 మంది నిరుపేద విద్యార్థినిలకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు దుప్పట్లు, పౌడర్, పేస్ట్, బిస్కెట్ పాకెట్స్, సబ్బులు, పెన్నులు తదితర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, ఖమ్మండి డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. విద్యార్థినిల అవసరాలను గుర్తించి దుప్పట్లు, గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ చేసినందుకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ ఔదార్యం

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట ్టణంలోని సమీకృత గిరిజనాభి వృద్ధి సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన గిరి దర్బార్‌లో ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఐఏఎస్ గిరిజన నుండి అర్జీలు సేకరిస్తున్న సందర్భంగా ఓ మహిళను తనకు కంటి వైద్యం కోసం అభ్యర్థించగా చలించిన పీవో తన సొంత వాహనంలో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు పం పించారు. హస్పిటల్ సూపరింటెండెంట్ డా. రామకృష్ణ పర్యవేక్షణలో నూతనంగా ఏర్పాటు చేసి న కంటి వైద్యశాల డా.సంతోష్ పూనెం భద్రమ్మకు కంటి పరీక్షలు నిర్వహించి, వచ్చే నెల ఫిబ్రవరి 2వ తేదీన కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు.

# ఇంజం దుర్గమ్మ చిత్రపటానికి పలువురి నివాళి





**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 29:**

దివంగత ఇంజం దుర్గమ్మ దశదిన ఖర్మను పురస్కరించుకొని సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారీఎత్తున రాజకీయాలకతీతంగా ప్రముఖులు, మేధావులు, జర్నలిస్టు సంఘాలు సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ నెల 19వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన దుర్గమ్మ సంస్మరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తన నిర్వహించారు. ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ జర్నలిస్టు కాలనీ బంగారయ్యనగర్‌లో నివసిస్తున్న దుర్గమ్మ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. సాంప్రదాయం ప్రకారం అక్కడ ఏర్పాటు చేసిన ఆమె మృతికి సంతాప సూచకంగా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత సీనియర్ పాత్రికేయులు ఇంజం వెంకటనర్సయ్య స్వగృహంలో టియుడబ్ల్యూజె, ఐజెయు జిల్లా, రాష్ట్ర, పట్టణ ప్రముఖులు పరామర్శించారు. అనంతరం గణేష్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యండి జావీద్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు, ఏలూరి రవికుమార్, వార్త యాజమాన్యం, పాత్రికేయులు ఆంధ్రప్రభ రీజనల్ మేనేజర్ పసునూరి రమేష్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు, మధిర, సత్తుపల్లి, కొత్తగుడెం, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు, వైరా, భద్రాచలం, ఖమ్మం, పాలేరు ఆర్‌సి సెంటర్ల పరిధిలోని వివిధ పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి పరిష్కార దిశగా అధికారులు చొరవ తీసుకోవాలి

**-ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణం లోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గిరి దర్బార్ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిడిఏ పీవో హాజరై గిరిజనుల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన గిరిజన దరఖాస్తులను పరిశీలించి యూనిట్ అధికారులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం వచ్చిన ధరఖాస్తుల్లో పోడు భూముల సమస్యలు, రైతు బంధు రుణాలు, పోడు భూములకు సంబంధించిన పట్టాల కొరకు, వ్యవసాయానికి సంబందించిన కరెంటు మోటారు కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ట్రైకార్ సబ్సీడీ రుణాల కొరకు సంబంధించిన ధరఖాస్తులను గిరిజనులు సమర్పించాలని గిరిజన దార్బర్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిష్టర్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబాలను విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, ఆర్‌సీవోటి వెంకటేశ్వరరాజు, ఎస్‌వో సురేష్‌బాబు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఆర్వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, డీడీ ఆఫీసు నుండి ప్రమీలభాయి, ఎస్‌డీసీ నుండి వెంకటేశ్వరరావు, అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వో నుండి ప్రసాద్, జీసీసీ నుండి సుగుణ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.




# ఓబీ కంపెనీలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*

సింగరేణి ఓబీ కంపెనీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండలంలో బొగ్గు గనుల విస్తరణలో భాగంగా అనేక మంది గ్రామాలు, ఇళ్లల్లు, పంటపొలాలు కోల్పోయి నిర్వాసితులుగా మారారని అన్నారు. నిరుద్యోగ యువతకు సింగరేణి ఓబీ కంపెనీలో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఆర్.లక్ష్మీ నారాయణ, తోట రమేష్, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, మంగి వీరయ్య, రాజు, సంపత్, ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.



## రైతులు పంట నమోదు చేసుకోవాలి

*అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.*



మొండికుంట క్లస్టర్ పరిధిలోని మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర గ్రామాలకుచెందిన రైతులు యాసంగి పంట నమోదు చేసుకోవాలని క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి దూదిమట్ల రమాదేవి తెలిపారు.యాసంగి సాగుచేసిన ప్రతి రైతు విధిగా వ్యవసాయశాఖలో పంటనమోదు చేసుకోవాలని అందులో భాగంగా ఈ నెల 30,31 తారీఖులలో మల్లెలమడుగు రైతువేదికలో అందుబాటులో వుంటానని రైతులు సాగుచేసిన పంట వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంపీడీఓకు సర్పంచుల వినతి

*అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.*




గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలలో చేసిన అభివృద్దిపనులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని కోరుతూ సోమవారం సర్పంచులు ఎంపీడీఓ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20నెలల నుండి రాష్ట్రప్రభుత్వం నుండి రావాల్సిన గ్రాంటులు మంజూరు చేయలేదని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులలో 30శాతం త్రాగునీటికి 30శాతం పారిశుధ్యానికి 15శాతం హరితహారంకు 15శాతం మౌళిక సదుపాయాలకు మిగిలిన 10శాతాన్ని పంచాయతీ అభివృద్ధి పనులకు కేటాయించాలని కిందిస్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడంతో చాలినన్ని నిధులులేక పంచాయతీల నిర్వహణ కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక్కో పంచాయతీలో 10లక్షల రూపాయలకు పైగా బకాయిలు పేరుకు పోయాయని,మరో రెండు రోజుల్లో సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో ఏమీచేయాలో దిక్కుతోచని స్థితిలో వున్నట్లు తెలిపారు.నూతన ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు చొరవ చూపాలని కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో అశ్వాపురం బట్టీలగుంపు గొందిగూడెం మిట్టగూడెం రామచంద్రాపురం అమెర్దా ఆనందాపురం సర్పంచులు వున్నారు.

## క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*

మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు 1104 యూనియన్ క్యాలెండర్, డైరీని సోమవారం సీఈ బి.బిచ్చన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో సీఈ బి.బిచ్చన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు హేమ్లా నాయక్, సత్యనారాయణ, రాజేందర్, కోటేశ్వరరావు, లచ్చిరాం, వెంకట్రామ్, సాంబశివరావు, రమేష్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకన్న, సంగయ్య, సునిత తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి పాదయాత్ర విజయవంతం

**-శ్రీవెంకటేశ్వరుని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని, ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి మొక్కు నేపథ్యంలో మణుగూరు పట్టణానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణుతోపాటు కాంగ్రెస్ కార్యకర్త చీమల రమేష్ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మణుగూరు నుండి మొక్కు తీర్చుకునేందుకు కాంగ్రెస్ కార్యకర్త జానపాటి వేణు, చీమల రమేష్ తిరుపతికి పాదయాత్ర ద్వారా వెళ్లి సోమవారం శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మణుగూరు నుండి తిరుపతి వరకు 24 రోజుల పాటు పాదయాత్ర సాగించి దిగ్విజయంగా పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## 30 నుండి లెప్రసీపై అవగాహన సదస్సులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*



ఈ నెల 30 నుండి వచ్చే నెల 14 వరకు మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో లెప్రసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు పీహెచ్‌సీ ఆవరణలో ఎస్ఎల్‌పీసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే నెల 12న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎంప్లాయిస్ డైరీ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*

మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం సీఈ బి.బిచ్చన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఈ బిచ్చన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఐలయ్య, డి.శ్రావన్, సీతయ్య, ఫణేంద్ర, అనిల్, ఉమాదేవి, రామాదేవి, రమణ, దనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఫోటో, వీడియో వెల్ఫేర్ అధ్యక్షులుగా కృష్ణమోహన్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*



మణుగూరు మండల ఫోటో అండ్ వీడియోస్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులుగా వన్నం కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. మణుగూరు పట్టణంలో సోమవారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఫోటో అండ్ వీడియోస్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులుగా వన్నం కృష్ణమోహన్ విజయం సాధించినట్లు రాష్ట్ర, జిల్లా నాయకులు తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీ పుసులూరి శ్రీనివాస్, ట్రెజరర్‌గా ఎంఆర్ఎస్ శ్రీనివాస్‌లకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేముల నర్సింహారావు, గునగంటి సారయ్య, కీసర సుధాకర్‌రెడ్డి, రామకృష్ణ, పంపన రమేష్, కరుణాకర్, సిర్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయాలి

**-మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :*

మహిళ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి అన్నారు. ఆమె సోమవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మహిళ సమాఖ్య మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు రాణించినప్పుడు మహిళ సాధికారత ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో బొలగాని సమ్మక్క, నాగెల్లి నిర్మల, పాయం లక్ష్మీ, అజ్మీర బద్రి, నాగెల్లి ప్రమీల, జగ్గ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఇంగ్లీష్ భాస పై నైపుణ్యత లేకనే ఉన్నత స్థాయి విద్యలో ఇబ్బందులు



*కారేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త :*

విద్యార్థులలో బాల్య దశ నుండి ఆంగ్ల మాధ్యమం పై నైపుణ్యత లేకపోవడం వల్ల ఉన్నత స్దాయి విద్యలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ టీచర్స్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ.... విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలని, తద్వారా తమ లక్ష్యాలను సులువుగా అధిగమించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్స్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెల్ బి - 2024 ప్రశ్నా ప్రతాలను ఆవిష్కరించారు. గ్రామీణ స్దాయిలో ఉండే విద్యార్థినీ విద్యార్థులు నేపథ్యం చాలా గొప్పగా ఉంటుందని, కార్పొరేట్ పాఠశాలతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే ఉన్నత స్దానాల్లో ఉన్నారన్నారు. గత 3సంవత్సరాలుగా విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం పై పోటీలు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలతో పాటు ఆంగ్ల మాధ్యమంపై నైపుణ్యత సాధించాలన్నారు. ఈ సందర్బంగా ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ... కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్సైగా శాంతి భద్రతలను కాపాడుతూనే, సామాజిక సేవలో సైతం నిరంతరం ముందుండే వ్యక్తిత్వం పోలీసు వ్యవస్థలో అతి తక్కువ మందికి ఉంటుందని అందులో మొట్టమొదటి స్దానం కారేపల్లి ఎస్సై రామారావుకు దక్కుతుందన్నారు. అనంతరం బాధ్యులు రామారావు ఈ నెల 24వ తేదీన 8,9వ తరగతిలో విద్యార్థులకు స్పెల్ బి పోటీలు నిర్వహించామని, త్వరలో మండల స్దాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో బిజెపికి బుద్ది చెప్పాలి




*కురవి,జనవరి29,ప్రభాతవార్త*

కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం గుగులోతు సరోజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో నాలుగు లెబర్‌కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సోతుగంటి మల్లయ్యా, గోనేల గోపయ్యా, గుండోజు ఉపేంద్రాచారి, మల్లయ్యా, లింగన్న, మహేష్, శారధ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

*గార్ల, జనవరి29 ప్రభాతవార్త:*

ఫిబ్రవరి 11, 12వ తేదిలలో ఖమ్మం పట్టణ కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ మండల బాధ్యులు గుగులోత్ బాలాజీ, శీలంశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్య వైజ్ఞానిక మహసభల గోడపత్రికను సంఘం సభ్యులు, ఉపాద్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యా యురాలు కోటేశ్వరీ, ఉపాద్యాయులు వెంకట్‌రెడ్డి, వజ్రం నాగేశ్వరరావు, లక్ష్మీదేవి, అనురాధ, రుక్కి, శ్రీనివాస్, తులసిదాస్, చంద్రసింగ్, రామ్‌కుమారి, సోనియా, అలివేలు, తదితరులున్నారు.

## గ్రామపంచాయతీ రాష్ట్ర కమిటీలో ఇల్లందు వాసులు

*ఇల్లందు,రూరల్,జనవరి,ప్రబాతవార్త29:*





తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యునియన్, రిజీస్టర్ నంబర్ 106 ఇఫ్టూ అనుబంధ రాష్ట్ర సహయా కార్యదర్శిగా భద్రాద్రి జిల్లా జూలురుపాడుకు చెందిన గోపాలరావు, ఇల్లందు మండలంకు చెందిన గుగులోత్ లక్ష్మన్ కొమరారం గ్రామపంచాయతీ గుమస్తా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైనట్లు ఇఫ్టూ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యాకుబ్‌షావలి తెలిపారు. ఈ సందర్భంగ వారికి శుభాకంక్షలు తెలిపారు.

## నిరంతర ఉద్యమకారుడు నరసింహారావు సేవలు మరువలేనివి



*గార్ల, జనవరి29 ప్రభాతవార్త:*

ప్రజల మద్యనే ఉంటు బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ఉద్యమకారులు తాళ్ళూరి నరసింహారావు సేవలు మరువ లేనవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు బొమ్మన అశోక్‌కుమార్, భూక్య హరినాయక్ అన్నారు. నరసింహారావు 10వ వర్థంతి సందర్బంగా సోమవారం మండల పరిధి బుద్దారం ఛౌరస్తాలో తాళ్ళూరి నర్సయ్యా, వాంకుడోత్ బాణ్యాల వర్థంతిని పార్టి ఆద్వర్యంలో స్థూపంవద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు గ్రామాలలో నీటి, భూసమస్యలపై పోరాటాలు సాగించి దళజతులు, గిరిజనులకు భూపట్టాలను సాధించి పెట్టారన్నారు. నైజాం నవాబు కాలంలో బుద్దారం గ్రామం కమ్యూనిస్టుల కేంద్రంగా ఉండేదని, బుద్దారం గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. నర్సయ్య ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాగం లోకేశ్వరావు అద్యక్షతన నిర్వహించిన వర్థంతి కార్యక్రమంలో మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, వీరస్వామి, ఇమ్మడి గోవిందు, నాగమణి, మోహన్, రాము, బాజీ, మల్లయ్యా, మౌలానా, లక్ష్మయ్యా, నాగరాజు, సింగం వెంకటేశ్వర్లు, నంద్యా, వి.కొండయ్యా, మాళోత్ శాంతికుమార్, వెంకటమ్మ, వీరభద్రం, ప్రవీణ్, సర్వర్, సత్యం, వీరన్న, అనుబంధ సంఘాలు, సానుభూతిపరులు, తదితరులున్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

*మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త*

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని డివైడర్ మద్యలో ఏర్పాటు చేసిన కో నో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని సిపియం మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్ల వలన మానవాళికి ప్రమాధం పొంచి ఉందని సామాజిక మాద్యమాల్లో ప్రచారం జరుగుతున్నా అధికారులు తమకేవి పట్టనట్లు ఉండడం సరికాదన్నారు. ఆ చెట్ల పూతతో శ్వాసకోశ, గుండెజబ్బు, ఉబసం ఉన్న వారికి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల సుప్రింకోర్టు వాటిని నివారించాలని ప్రత్యేక ప్రకటన చేసినప్పటికీ ఆ చెట్లను పెంచుతూ లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే అట్టి చెట్లను తొలగించి ప్రత్యమ్నాయంగా పూలమొక్కలను ఏర్పాటు చేయాలన్నారు.




## ప్రభుత్వ గురుకులాలను సద్వినియోగం చేసుకోండి



*ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త29:*

ప్రభుత్వం అద్వర్యంలో నిర్వహించే ముస్లీం మైనార్టీ జూనియర్ కళాశాల గురుకులాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలనిడీఎస్పీ రమణమూర్తి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగ మైనార్టీ గురుకుల జూనియర్ కళశాలకు సంబందించిన ఆడ్మిషన్ వాల్ పోస్టర్స్‌నుఅయన ఆవిష్కరించారు. మెరుగైన సదుపాయలు, నాణ్యమై విద్యాబోధన ఈ గురుకులాలల్లో అందించబడుతుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌ముదాస్సార్ హూస్సేన్ మాట్లాడుతూ, 2024-25 సంవత్సరానికిగాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఆడ్మిషన్లు ప్రారంభమయ్యాని, పదవో తరగతి పూర్తి చేసిన మైనార్టీ, నాన్ మైనార్టీ ఎస్సీ, ఎస్టీ బీసీ, ఓసీ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ కోర్సులలో చేరే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రావు, ఆశోక్, హరీష్, పీడీ నజీముద్దీన్, సాధిక్, విద్యాసాగర్, చైతన్య, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు జిల్లా కౌన్సిల్‌ను అడ్డుకోవటం సరైందికాదు

*ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త29:*




భద్రాచలం పట్టణంలో నిర్వహించే పీడీఎస్‌యు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకోవటం సరైంది కాదని జిల్లా పీడీఎస్‌యు కోశాధికారిగణేష్ అన్నారు. సోమవారం జరిగిన ఓ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, జిల్లా సమావేశాల కోసం గడిచిన 15 రోజులుగా విస్త్రత ప్రచారంచేసుకోవటం జరిగిందని ఏదైన అభ్యంతరం ఉంటే అప్పుడే అడ్డుకోవాల్సి ఉందన్నారు. అలా కాకుండా నేడు సమావవేశం నిర్వహిస్తుంటే అడ్డుకోవం దురుద్దేశ్యమే అన్నారు.

## సీఎంఓఏఐ నూతన కమిటీ ఎన్నిక



*ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త29:*

ఇల్లందు ఏరియా కోల్‌మైన్స్ ఆపీసర్స్ అసోసియోషన్ ఆఫ్ ఇండియా నూతన కమిటీ ఎన్ని జరిదింది. ఈ ఎన్నికల్లో అసంఘం ఇల్లందు ఏరియా అధ్యక్షుడిగా శివప్రసాద్, ఉపాధ్యాక్షుడిగా చిన్నయ్య, మధుసుదన్‌రావు, కార్యదంర్శిగా కే. శ్రీనివాస్, సహయ కార్యదర్శులుగా పవన్, నాగేశ్వరరావు, కోశాధికారిగా సందీప్, బోడనాగేశ్వరరావులు ఎన్నిక కగా వారికి జీఎం జాన్ ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడతున్న బిజెపికి బుద్దిచెప్పాలి

*మహబూబాబాద్‌నెహ్రూ సెంటర్,జనవరి29,ప్రభాతవార్త*

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రానున్న రోజుల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిందని ఇంతవరకు రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ప్రపంచంలోని 125దేశాల్లో ఆకలితో అలమటిస్తున్న దేశాల్లో 111వ స్థానంలో ఉందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని వాటాలుగా అమ్ముతున్నారని అన్నారు. తదితర సమస్యలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో కార్మికులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమ్మెట రాజమౌళి, విక్రమ్, నాయకులు ఆజాద్, నక్క వెంకన్న, మధు, నరేష్ పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

దమ్మపేట, జనవరి 29 (ప్రభాతవార్త):



పట్టభద్రులంతా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చామర్తి గోపిశాస్త్రి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలోని పట్టభద్రుల ఎన్నికల కోసం అర్హులైన వారందరూ ఫిబ్రవరి 6వ తేదీ లోపు 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్ళు నిండిన అందరూ ఫారం 18ద్వారా ఆన్‌లైన్‌లో మరియు రెవెన్యూ కార్యాలయంలో ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇంతక ముందు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా ఇప్పుడు మరలా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా పంచాయతీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు



దమ్మపేట, జనవరి 29 (ప్రభాతవార్త):

మండలంలోని మందలపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. నెలాఖరు నాటికి పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ దాదాపు 6వేల జనాభా కలిగిన పెద్ద గ్రామ పంచాయతీలో ఎన్నికలను ఏకగ్రీవం చేయడం గొప్ప విషయమని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం సర్పంచ్ మడివి దుర్గ, ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణలు మాట్లాడుతూ పంచాయతీ సమావేశాలలో నిర్ణయాలకు ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథుల ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిప రామారావు, ఎంపిటిసి అజయ్‌కుమార్, కోఆప్షన్‌సభ్యుడు సుభాని, వార్డు సభ్యులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎస్పీ రోహిత్ రాజు



దమ్మపేట, జనవరి 29 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లి వెళ్ళిన ఎస్పీ తుమ్మలను కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి పలు అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఉన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

అశ్వారావుపేట టౌన్, జనవరి 29 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పేద విద్యార్థికి ఆల్ ఇండియా ట్రు క్రిస్టియన్ కౌన్సిల్ జయశాలి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు. సోమవారం గ్రామానికి చెందిన తుంగ వరుణ్ సందీప్ అరుదైన వ్యాధితో బాధపడుతుండగా రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, సుందర్‌రావు, రమేష్, భాస్కరరావు, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యను అభ్యసించాలి

కామేపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):

ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలను వినియోగించుకొని మెరుగైన విద్యను అభ్యసించాలని సీఎంవో వై.రాజశేఖర్ కోరారు. సోమవారం ఆకస్మికంగా కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. మన ఊరు - మన బడి పథకంలో నిర్మించిన వంటగది, ప్రహరీగోడ నిర్మాణంను పరిశీలించారు.అదే విధంగా విద్యార్థుల ప్రగతిని, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జరుపుల దేవాసింగ్, సుంకు నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ దారావత్

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



అశ్వారావుపేట రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త):

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెంటనే ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హమాలీ అడ్డా వద్ద నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కార్మికులకు చేసింది ఏమీలేదన్నారు. ఉన్న కార్మిక చట్టాలు వీరికి వర్తించవని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలు తగ్గించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, 50 ఏళ్ళు నిండిన హమాలీ కార్మికులకు పింఛను ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఏసు, రాంబాబు, రమేష్, నాగేంద్ర, హనుమంతరావు, మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీస్



దమ్మపేట రూరల్,జనవరి29 (ప్రభాతవార్త :

సహజంగా పోలీస్ అంటే అందరికీ నెగిటివ్ ఆలోచన వస్తుంది. లేదా భయం వేస్తుంది. పోలీస్ కు దూరంగా ఉండాలనే ఆలోచన కూడా రావడం సహజం. కానీ అటువంటి అనుమానాలకు తావివ్వకుండా పోలీసులు కూడా మానవత్వం ఉన్న సామాజిక పౌరులే అంటూ నిరూపించాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. ఆపదలో మృత్యువాతకు దగ్గరైన ఓ వ్యక్తిని తన పోలీస్ శిక్షణతో ప్రాణం పోసి బ్రతికించగలిగాడు. అందుకు పోలీస్ ఉన్నతాధికారి చేత ప్రశంసలు కూడా పొందాడు. ఇంతకీ ఎవరా..? పోలీస్..? ఏమిటి ఆయన చేసి ఘనకార్యం...? ఎక్కడ చేశాడు...? అనే విషయాలను పరిశీలిస్తే అశ్వారావుపేట నియోజక వర్గం దమ్మపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నాగముత్యం. మేడారం జాతరకు విధి నిర్వహణలో మూడు రోజుల పాటు ఉన్నారు. మేడారం త్రీ పాయింట్లో బందోబస్తు డ్యూటీ నిర్వహిస్తున్నాడు. రద్దీగా ఉన్న ప్రదేశం కావడంతో హైదరాబాద్ కు చెందిన లక్ష్మారెడ్డి అనే వ్యక్తి ఉన్నట్లుండి ఒక్కసారిగా కుప్పకూలి పోవడం చూశాడు. వెంటనే దగ్గర్లోని భక్తులంతా గుమ్మిగూడి ఆర్తనాదాలు చేస్తున్నారు. గమనించిన నాగముత్యం స్పందించారు. వెంటనే దగ్గరలోని వారందరిని కాస్తంత దూరంగా ఉండమని గాలి వెలుతురు అందేలా చూశాడు. వెంటనే పోలీస్ శిక్షణలో తీసుకున్న సిపిఆర్ మెథడ్ ద్వారా గుండె సమీపంలో చాతిపై పంపింగ్ చేయడం మొదలు పెట్టాడు. ఇలా దాదాపుగా 10నుండి 15 నిమిషాలు చేయగా స్పృహ కోల్పోయిన బాధితుడికి మరలా స్పృహ రావడంతో అందరూ గాలిపీల్చుకున్నారు. కాస్తంత దూరంగా తీసుకువెళ్లి మంచినీటిని త్రాగించి వివరాల కోసం మాట్లాడారు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఎస్పీ సంఘటనా ప్రదేశానికి వచ్చి కానిస్టేబుల్ నాగముత్యం ను ప్రత్యేకంగా అభినందించారు. దమ్మపేట పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళిన కానిస్టేబుల్ మనవతా దృక్పథంతో ప్రాణం కాపాడటం పట్ల స్థానిక పోలీస్ ఎస్సై .బి.సాయికిరణ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




## మంత్రి తుమ్మలకు సిపిఐ నాయకుల వినతి



దమ్మపేట, జనవరి 29 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణలకు సిపిఐ నాయకులు మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం తుమ్మలను కలుసుకున్న సిపిఐ నాయకులు మండల కేంద్రం దమ్మపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, దమ్మపేటలోని కోర్టును వెంటనే ప్రారంభించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారెలు స్పందించి వెంటనే జూనియర్ కళాశాల, కోర్టు అయ్యేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కోశాధికారిగా ఎస్‌విటి కొండ

అశ్వారావుపేట రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతాపార్టీ జిల్లా కోశాధికారిగా అశ్వారావుపేటకు చెందిన ఎస్‌విటి కొండ నియామకం కాబడ్డారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధిష్ఠానం కొండాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనకు జిల్లా కోశాధికారిగా నియమించడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్‌కు కొండా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మండల నాయకులు అభినందనలు తెలిపారు.

## పట్టాలు రాని ఆరుగురికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఆరుగురు మహిళా రైతులకు సోమవారం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు వచ్చాయి. గ్రామానికి చెందిన రైతులు పట్టాలు రాక పోవడంతో పంచాయతీ సర్పంచ్ సోమిని శివశంకర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఐటిడిఎని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో భద్రాచలం ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం ఆరుగురు మహిళా రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ చేసి అందజేసింది.

## సర్పంచ్ లూసీకి ఘన సన్మానం

కామేపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జాయి లూసీ, వార్డు సభ్యుల పదవీ కాలం 5సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, పశువైద్య, గ్రామ పంచాయితీ సిబ్బంది సర్పంచ్ లూసీని సోమవారం సన్మానించిసేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు,వార్డు సభ్యులు, కార్యదర్శి బి.రవికుమార్, పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ, హాస్టల్ వార్డెన్ వేణు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాంప్రదాయ హక్కులను పునరుద్ధరించాలి...

### ఏప్రిల్ ఫిబ్రవరి 5,6వ తేదీలలో జరుగు జాతీయ సదస్సు- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సు

**తెలంగాణ ర్రాష అధ్యక్షుడు అజ్మీర నరేష్**

**కారేపలి, జనవరి 29, ప్రభాతవార్త :** అడవి భూమి వనరులు సంస్కృతి సాంప్రదాయ విషాల్లో ఆదివాసీల సాంప్రదాయ హక్కులను పునరుద్ధరించాలని తెలంగాణ టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర్ నరేష్ నాయక్ సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో మాట్లాడుతూ... అనాధిగా నిరక్షరాస్యులుగా ఆదివాసీలో ప్రపంచంలో అత్యంత వెనుకపాటు తనానికి గురయ్యారన్నారు. విలువైన అడవులు ఖనిజాలు వన్యప్రాణాలు జీవన వైవిద్యాలకు ఆదివాసీ ప్రాంతాలే వేదికలుగా ఉన్నాయన్నారు. విలువైన సహజ సంపదను అనుభవించాల్సిన ఆదివాసీలు నేడు దుబ్బరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఆదివాసీయ సాంప్రదాయ హక్కులను పరిరక్షిస్తామని పాలకులు పదేపదే వేదికలపై తెలుపుతున్న వాస్తవానికి పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయన్నారు. ఆదివాసీ కుటుంబాల్లో వేలాది మంది చదువుకున్న సరైన ఉపాధి అవకాశాలు లేక వివిధ రకాల పనులు చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినప్పటికి రాష్ట్రంలో గిరిజనుల స్థితిగతుల దుర్బరంగా ఉన్నాయన్నారు. టీఎస్ఎఫ్ జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్‌లో ఫిబ్రవరి 5,6వ తేదీలలో వేదిక ఎన్‌టీఆర్ కన్వెన్సన్ ఆడిటోరియం అది కవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పీడిక రాజన్న దొర అరకు ఎంపీ గోడ్డెటి మాధవి ఆంధ్రప్రదేశ్ శాసన



సభ్యులు అరకు ఎమ్మెల్యే చిట్టి పలుగున కుమార్, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజులతో పాటు మరో 8మంది శాసనసభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భారీ సంక్‌యలో హాజరు కావాలని కోరారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**కారేపల్లి,జనవరి 29, ప్రభాతవార్త :** కారేపల్లికి చెందిన కందుకూరి వరప్రసాద్ తన తండ్రి గురప్ప జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు విద్యార్థులకు స్టేషనరీ అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.... పాఠశాలలో విద్యను అభ్యసించే ప్రతి ఒక్కరు ప్రణాళిక బద్దంగా చదివితేనే పరీక్షలను మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. పరీక్షల సమయం ఆసన్నమైందని, విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా శ్రద్దగా చదవాలన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి నేడు మంచి స్థితిలో ఉన్నారంటే



వరప్రసాద్ తండ్రి విద్యకు ఇచ్చిన విలువతోనే సాధ్యమైందన్నారు. విద్యార్థులందరూ రాబోయే పరీక్షలకు బాగా చదివి సందర్భంగా కోరారు. డబ్బులు ఉన్నా దాతృత్వ గుణం కలిగి ఉండడం చాలా అరుదుగా ఉంటుందని, కందుకూరి వరప్రసాద్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్టేషనరీ దాత కందుకూరి వరప్రసాద్ మాట్లాడుతూ... పిల్లలకు మంచి విద్యార్థి అందించాలనే లక్ష్యంతో ఎంత కష్టానైనా తల్లిదండ్రులు భరిస్తారని అన్నారు. అటువంటి తల్లిదండ్రుల కష్టాన్ని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తించి విద్య పట్ల శ్రద్ద కనబరచాలని కోరారు. అనంతరం భవిష్యత్తులో పెద్ద ఇల్లు కట్టుకుంటారని నమ్మి నా తండ్రి గుర్రప్ప తన సంపాదన మొత్తాన్ని మా చదువులకే వెచ్చించారని, నేడు తన తండ్రి ప్రోత్సాహంతోనే ఈ స్థితిలో ఉన్నామన్నారు. కాగా పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష సంకల్పం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చెప్పిన కథ విద్యార్థులను, అతిథులను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కందుకూరి రమేష్, రిటైర్డ్ హెచ్ఎం వి రాములు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ కరువు...!

### విద్యాశాఖ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి...!- ఇష్టారీతిన ఉపాధ్యాయుల సెలవులు...? -ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

**కారేపల్లి,జనవరి 29, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి ఉపాధ్యాయులు తరచుగా సెలవులపై వెళ్ళడం ఆయా పాఠశాలల పనితీరు ప్రశ్నార్ధకంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు అనేక మంది ఖమ్మం ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగించడంతో సమయపాలన పాటించడం లేదనేది సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. వాస్తవానికి గత కాలంలో ఉపాధ్యాయులు స్ధానికంగా నివసించడంతో ప్రభుత్వ పాఠశాల పనితీరు గణనీయంగా ఉండటంతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపలేదు. కానీ మారుతున్న కాలంలో ఉపాధ్యాయులు అధికంగా లేకపోవడం మండల విద్యాశాక ఆజమాయిషీ కోరవడటం నేడు ప్రభుత్వ పాఠశాలల మనుగడే ప్రశ్నార్ధకంగా మారింది. కొన్ని పాఠశాలల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు ఉండటమే నిదర్శనం. మండలంలో ఉపాధ్యాయుల పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. అనేక సందర్భాలలో సమయపాలన పాటించకుండా తమ ఇష్టారీతిన రావడం పరిపాటిగా మార్చుకున్న అనేక మంది ఉపాధ్యాయుల వైఖరిని మీడియా ద్వారా మండల విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకువచ్చినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంతో ఉపాధ్యాయుల పరిస్థితి యాథా రాజా సతా ప్రజాగా మారింది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ ఇష్టారీతిన సెలవులు పెడుతున్నారని, తద్వారా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాగా సోమవారం పాటి మీద గుంపు రంగురాళ్ళబోడు ఉపాధ్యాయయులు సెలవుపై వెళ్ళడంతో స్ధానికులు మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ పని చేస్తున్న సీఆర్పీ సురేష్‌ను ఫోన్‌లో వివరణ అడగగా, సీఆర్పీ సురేష్ రంగురాళ్ళబోడు పాఠశాలలో డిప్యూటేషన్ విదులు నిర్వహించారు. ఉపాధ్యాయులు సెలవు సమాచారం సైతం



అప్పటికప్పుడే, అధికూడా అదికారుల దృష్టికి వేస్తేనే ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా పరీక్షల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇలా ఉపాధ్యాయులు ఇష్టారీతిన సెలవులు పెట్టడం, సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని ప్రభుత్వం చెబుతున్నా ఉపాధ్యాయులు మాత్రం నిబందనలు చెప్పడానికి కానీ పాటించడానికి కాదనే చందంగా వ్యవహరిస్తున్నట్లు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల విద్యా వ్యవస్థ గాడిన పడాలంటే జిల్లా అధికారులు దృష్టి సారిస్తేనే సాధ్యమవుతుంనది మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వైరా ఎమ్మెల్యే గెలుపుతో మొక్కు తీర్చుకున్న వీరాభిమాని

**కారేపల్లి,జనవరి 29, ప్రభాతవార్త :** వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ఎన్నికలలో గెలిస్తే ఆయన వీరాభిమాని అయిన మేదరి వెంకటేశ్వర్లు కుమారుడు మేదరి రాజా చెన్నైలోని వెల్లంకి చర్చికి ఒక కిలోమీటర్ మోకాళ్ళ నడకతో వస్తారని మొక్కుకున్నారు. మాళోత్ రాందాస్ నాయక్ ఎమ్మెల్యే అఖండ వియం సాధించడంతో మొక్కుకున్న ప్రకారం సోమవారం చెన్నై వెళ్ళి మొక్కుబడిని తీర్చుకున్నారు.




## స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనాలు

### నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**కారేపల్లి,జనవరి 29, ప్రభాతవార్త :** రహదారి మార్గాల్లో నెంబర్ ప్లేట్ వాహనాలు నడపడంతో పాటు త్రిబుల్ రైడింగ్ సరైన వాహన కాగితాలు లేని వారిపై కారేపల్లి పోలీసులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 30కి పైగా వాహనాలు పట్టుబడ్డాయి. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి క్రిమినల్ కేసుల సైతం నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై పుష్పాల రామారావు పేర్కొన్నారు. సీఐ బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రామారావు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సరైన దృవపత్రాలు, నెంబర్ ప్లేట్ లేకపోవడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్ వాహనాలపై దృష్టి సారించి స్టేషన్‌కు తరలించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఈ విషయం తెలిసినా తల్లిదండ్రులు, ఇతరులు మేనర్లకు వాహనాలు ఇస్తున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే ఆ వాహనాలపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు. కాగా పాఠవాల విడుదల సమయంలో రోడ్లపై ఉన్న ఆకతాయిలకు స్టేషన్‌లో ఉన్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో 20 వాహనాలను స్టేషన్‌కు తరలించామని వాటన్నింటిని నిశితంగా పరిశీలించి దృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేటు లేని వాహనాలపై జరిమానాతో పాటు కేసులు సైతం నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్, సుదాకర్, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

## స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములు

**వైరా,జనవరి29,ప్రభాతవార్త:** ఒకే ఇంటికి చెందిన ఇదనదరు అన్నదమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలను సాధించారు. గత రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టాఫ్‌నర్స్ ఉద్యోగ నియామక ఫలితాల్లో వైరా మండలానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితే



వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ గౌస్‌మియా, మహబూబ్‌బీ దంపతుల ఇద్దరు కుమారులు హనీఫ్‌పాషా, ఆసిఫ్‌పాషాలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్‌నర్స్ ఉద్యోగ నియామక పరీక్షల్లో ఈ ఇరువురు అన్నదమ్ములు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికకాబడ్డారు. ఒకే ఇంటి నుండి ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఎంపికకావడంతో సోమవరం గ్రామస్థులు సైతం ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ఎల్ఐసి డవలప్‌మెంట్ ఆఫీసర్ మన్నవ సుధాకర్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## రిపోర్టర్ రవితేజకు పితృవియోగం

**వైరా, జనవరి29, ప్రభాతవార్త:** వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన ఏబిఎన్ టివి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ తండ్రి క్రిష్ణయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వైరా జర్నలిస్టులు విప్పలమడక వెళ్లి క్రిష్ణయ్య భౌతికఖాయం వదనద నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టు పారుపల్లి కృష్ణారావు, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాస్‌రావు, మేడా సంపత్, పులి కృష్ణార్జున్‌రావు, గొల్లమందల విజయ్, చింతల వసంతరావు, ఏడునూతల బుచ్చిరామారావు, పెద్దప్రోలు నవీన్, ఆది శ్రీకాంత్, రేచర్ల నాగరాజు, గుడిమెట్ల మోహన్‌రావు, అతావుల్లా, సూతకాని శ్రీకాంత్, రాములు, రఫి, దినేష్, గుండ్ల బాబురావు, వీరారెడ్డి, నల్లమోతు శ్రీనివాసరావు, విలాసాగరం నరేష్, నారపోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్‌గా మారిన ఎమ్మెల్యే



*తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మండల పరిధిలోని వెంగన్నపేట (గూడూరు) గ్రామంలో సోమవారం సొంబత్తిన తమ్మిరాజు నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఓ చిన్నారి నీరసంగా ఉండటాన్ని గమనించి ఎమ్మెల్యే స్వతాహాగా వైద్యురాలు కావడంతో స్టెతస్కోప్‌తో ఆ చిన్నారిని పరీక్షించారు. అనంతరం మందులు రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కొండల్‌రావు

*తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త*



తల్లాడ ఎస్సైగా బి. కొండల్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై సురేష్ ఖమ్మం వీఆర్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిబ్బంది నూతన ఎస్సైకు స్వాగతం పలకగా, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘువతిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, వద్దేరామారావు, గోవిందు శ్రీనివాసరావు, దగ్గుల నాగిరెడ్డి, తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మల్లిఖార్జున్‌రావు, కాపా మహేష్ తదితరులు ఎస్సైను సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు.

## తల్లాడ మండలంపై ఎస్సై ఆరా...

తల్లాడ మండలంలో శాంతిభద్రతలపై ఎస్సై ఆరా తీసినట్లు తెలిసింది. తల్లాడ మండలం రాజకీయంగా చైతన్యవంతం కాగా, ఇక్కడ ఏఏ గ్రామాల్లో అలజడి ఉంటుందనే విషయాలను సిబ్బందిని అడిగినట్లు తెలిసింది. సమస్యలేమైనా ఉంటే నేరుగా తనను సంప్రదించే విధానం



కొనసాగించాలని ఎస్సై నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కల్లూరు ఎస్సైగా పనిచేసినప్పుడే తల్లాడ మండలంపై కొంత అవగాహన ఉన్నట్లు తెలిసింది. మండలంలో ప్రధాన పార్టీలు ఎంత పటిష్ఠంగా ఉన్నాయో అన్ని గ్రూపులున్నాయనేది ఎస్సై దృష్టిలో ఉన్నట్లు తెలిసింది. మొన్నటివరకు పనిచేసిన ఎస్సై కొన్ని సందర్భాల్లో స్టేషన్‌ను భ్రష్టు పట్టించారనే విమర్శలున్నాయి. మండల వ్యవస్థ అమలయ్యాక ఎంతో మంది స్టేషన్‌లో పనిచేసిన ఎస్సైలు శాంతిభద్రతలను పకడ్బంధీగా అమలుచేసి రాజకీయ నాయకులకు ముచ్చెటమలు పట్టించిన సంఘటనలు నేటికీ నాయకులు గుర్తు చేసుకుంటుండగా కొన్ని నిర్ణయాలతో మొన్నటివరకు పనిచేసిన ఎస్సై తల్లాడ ప్రతిష్ఠ దిగజార్చారని నాయకులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో ఎస్సై ఉద్యోగం కత్తిమీద సాములాంటిదే. దాదాపు 30 ఏళ్ళు తల్లాడలో టిడిపి, బీఆర్ఎస్ నుండే మధిర, సత్తుపల్లి సిపిఎం, టిడిపి, బీఆర్ఎస్ నాయకులే ప్రాతినిధ్యం వహించగా రెండు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఏది ఏమైనా ఎస్సై మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో ఎంత వరకు పట్టు సాధిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో పశుగ్రాసం వితరణ



*కల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త*

వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలోని శ్రీ వేంకటేశ్వర, శ్రీ కృష్ణ గోశాలకు కల్లూరు నుంచి సుమారు 14 ట్రాక్టర్ల పశుగ్రాసం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా మాజీ కమిటి మెంబర్ పసుమర్తి చందర్‌రావు, మాజీ జట్పీటిసి సభ్యులు షేక్ యాకూబ్ అలీ, రైతు నాయకులు ఉబ్బన గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు



*కల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. కల్లూరు, జిడిబిపల్లి, కొర్లగూడెం, లోకారం తదితర గ్రామాల్లో తనిఖీలు చేపట్టి రికార్డుల నిర్వహణ, లావాదేవీల నిర్వహణ తదితర అంశాలపై ఏడీఏ నరసింహారావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగు మందులు తీసుకునే సమయంలో తప్పకుండా రశీదులు పొందాలని, వేలిముద్ర నిర్వహణతోనే తీసుకోవాలని అధికారులు, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ రూప, ఏఈఓలు నరేష్, పవన్ కళ్యాణ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్‌నర్స్ ఫలితాల్లో కల్లూరు వాసుల ప్రతిభ

*కల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త*







స్టాఫ్ నర్స్ ఫలితాలలో నిరుపేద కుటుంబానికి చెందిన కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామానికి చెందిన దానయ్య కుమారుడు వేల్పుల కళ్యాణ్‌రాజు పట్టుదలతో ఉద్యోగం సాధించాడు. అలాగే పేరువంచ గ్రామానికి చెందిన గుండపనేని విజయ, కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ శైలజలు తమ ప్రతిభను చాటా ఉద్యోగాలను సాధించారు.

## తల్లాడ ఎంపిడిఓగా సుభాషిణి

*తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త*



తల్లాడ ఎంపిడిఓగా సీహెచ్. సుభాషిణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎంపిడిఓగా పనిచేస్తున్న బి. రవీందర్‌రెడ్డి ఖమ్మం రూరల్‌కు బదిలీ కాగా, ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న కొండపల్లి శ్రీదేవి ఇంఛార్జి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ మేరకు డిఆర్‌డిఓలో విధులు నిర్వర్తిస్తున్న సుభాషిణిని కలెక్టర్ తల్లాడ ఎంపిడిఓగా ఉత్తర్వులు జారీచేయడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమె పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.




## రహదారి భద్రతపై అవగాహన సదస్సు



*పెనుబల్లి, జనవరి 29, ప్రభాతవార్త*

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చింతగూడెం (ముత్తగూడెం)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు అధ్యక్షతన సోమవారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి మోటార్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హాజరై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపటం వలన వారి ప్రాణాలతో పాటు తోటి రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని ఒక వేళ మైనర్లు వాహనాలు నడిపినట్లయితే మైనర్ల పైన, వారి తల్లిదండ్రులపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం మత్తు, నిద్ర మత్తులో, అలసటతో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదన్నారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మోహన్‌రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీయం. బంజర్ ఎస్సైగా వెంకటేష్

*పెనుబల్లి, జనవరి 29, ప్రభాతవార్త*



వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌గా నూతన ఎస్సైగా కర్రి వెంకటేష్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన ఖమ్మం వన్ టౌన్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వియం. బంజర్ ఎస్సైగా రానున్నారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న సూరజ్ ఖమ్మం హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు వెంకటేష్ వియం. బంజర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## రిటైర్డ్ తహశీల్దార్ మృతి పట్ల సంతాపం



*తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ తహశీల్దార్ శ్రీనాధరాజు కృష్ణంరాజు గుండెపోటుతో మృతిచెందగా సోమవారం వారి పార్థీవదేహాన్ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిలూరి బాబు అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, తోటకూర శేషగిరిరావు, కర్నాటి కృష్ణారెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో అప్పలనర్సింహపురానికి బస్సు సర్వీస్ పునరుద్ధరణ

### -ఆరేళ్ళ కల సాకారం
### కావడంతో గ్రామస్తుల హర్షం

*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
ఎట్టకేలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అప్పలనర్సింహపురం గ్రామంకు ఆర్టిసి బస్సు సర్వీస్ సౌకర్యం పునరుద్దరించారు. గత ఆరేళ్ళుగా అప్పలనర్సింహపురం గ్రామస్తులు ఎదురు చూసిన ఆర్టిసి బస్సు సర్వీస్ కల సోమవారం సాకారమైంది. గత ఆరేళ్ళుగా అప్పలనర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామానికి ఆర్టిసి బస్సు సర్వీస్ సౌకర్యంను పునరుద్దరణ చేయాలని ఎన్నో పర్యాయాలు స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఏమాత్రం పట్టించుకోలేదని ఆగ్రామస్తులు ఆవేదన



వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని ఆదివారం అప్పలనర్సింహపురం గ్రామ కాంగ్రేస్ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి తీసుకు వెళ్ళారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో క్యాంప్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆర్టిసి అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు అప్పలనర్సింహపురం గ్రామంకు ఆర్టిసి బస్సు సర్వీస్ సౌకర్యంను పునరుద్దరణ చేయాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన ఆర్టిసి అధికారులు బస్సు సర్వీస్ సౌకర్యంను పునరుద్దరణ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయన్నే అప్పలనర్సింహపురం గ్రామంకు ఆర్టిసి బస్సు రావడంతో గ్రామస్తులు ఆనందోత్సవాలతో హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ యెనికె జానకీరామయ్య, అప్పలనర్సింహపురం గ్రామ మాజీ సర్పంచ్ మన్నె నగేష్, కాంగ్రేస్ నాయకులు, గ్రామస్తులు శీలం పెద్ద వెంకటేశ్వర్లు, పుసులూరి విశ్వనాధం, పెంటమాల అశోక్, వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం, సిపిఐ, కాంగ్రేస్, సిపిఐఎంల్ ప్రజాపంథా, ఆప్ పార్టీలు, వాటి అనుబంధ సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల నాయకుల సమావేశం ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కెవి రామిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన నేలకొండపల్లి నందు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. అలాగే, ఫిబ్రవరి 16వ తేదీన జాతీయ స్థాయి పిలుపులో భాగంగా జరుగనున్న అఖిల భారత గ్రామీణ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం, సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు,సిపిఐఎంల్ ప్రజాపంథా మండల కార్యదర్శి చిర్ర భిక్షం, ఆప్ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దుగ్గి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు, కాంగ్రేస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల కాంగ్రేస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఎల్‌టిపి మండల స్థాయి పోటీలు విజయవంతం

*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
ఇఎల్‌టిపి ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి నందు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి స్పెల్ విజార్డు, డ్రామ పోటీలు విజయవంతమైనాయి. ఈ స్పెల్ విజార్డు పోటీలలో ప్రథమ బహుమతి ప్రభుత్వ హైస్కూల్, డ్రామ విభాగంలో ప్రథమ బహుమతి జెడ్పీహెచ్ఎస్ ఆరెగూడెం విద్యార్థులు గెల్చుకున్నారు. విజేతలయిన విద్యార్థులకు బహుమతులను అందచేసారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాటశాల హెడ్మాస్టర్ రమేష్, బాలికల ఉన్నత పాఠశాల



హెడ్మాస్టర్ రత్నకుమారి, అప్పలనర్సింహపురం పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య, మండల కన్వీనర్ ముత్యాలు, కోకన్వీనర్ శంకరరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులకు బడ్జెట్ పెంచాలి

*ముదిగొండ,జనవరి 29, (ప్రభాతవార్త) :*
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వై రామారావుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ఉపాధి కూలీల నిధులను తగ్గించుడం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నది. వచ్చే బడ్జెట్‌లో ఉపాది కూలీలకు రూ. 26,4000కోట్లను కేటాయించాలని కూలీలకు కనీస సౌకర్యాలు నీలు, టెంట్లు, మెడికల్ కిట్లను అందజేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రబుత్వం, కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, మండల నాయకులు



మర్లపాటి వెంకటేశ్వరరావు, నెమలి సైదులు, ఎంగ్రాది సీతయ్య, బలంతు వెంకటనారాయణ, కుర్రి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉపాధికి రూ.2.64 కోట్లు నిధులు కేటాయించాలని, ఉపాధిలో డ్రోన్ సిస్టమ్‌ను రద్దు చేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెవి రామిరెడ్డి, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దుగ్గి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందచేసారు. అనంతరం, కెవి రామిరెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, ఏడాదిలో 200 రోజులు కూలీలకు పని కల్పించాలని చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.10వేలు కూలీబందు ఇవ్వాలని, చనిపోయిన వారికి రూ.10లక్షలు కూలీ భీమా ఇవ్వాలని, అర్హులైన వారందరికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, సమగ్ర కూలీ చట్టం అమలు చేయాలని, విద్య, వైద్యాలను కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని వ్యవసాయ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని, కేరళ తరహాలోఉపాధి పనులను అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏవో తారాదేవి

### కత్తెర పురుగు నివారణకు
### క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన

*కామేపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
క్షేత్ర పర్యటనలో భాగంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, ముచ్చర్ల రెవిన్యూ పరిధిలో ఉన్న మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి సోమవారం పరిశీలించారు.రైతులకు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు పలు సూచనలు చేశారు.మొక్కజొన్న... ప్రస్తుతం విత్తనాలు వేసే దశ నుండి పూతదశలో ఉంది.మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉదృతిని గమనించుటకు ఎకరానికి 4లింగాకర్షక బుట్టలుపెట్టుకోవాలి.మొక్కజొన్నలో



కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బ్రెంజోయేట్ 0.4గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4మి.లీ. లీటరు నీటిలో కలిపి మొక్కసుడిలో పిచికారి చేయాలి.ఎకరానికి 10కిలోల తౌడు, 2కిలోల బెల్లం తీసుకొని 2-3లీటర్ల నీటిలో కరిగించి తర్వాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24గంటలు బెల్లం పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100గ్రాములు థయోడికార్బ్‌ని కలిపి విషపు ఎరను తయారు చేసుకోవాలి.ఈ విషపు ఎరను ఎదిగిన లార్వాల నివారణకు మొక్క సుడిలో వేసుకోవాలి.ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్నలో బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులు సోకడానికి అనుకూలం.ఈ తెగులు గమనించినట్లయితే, క్లోరిన్ కలిగిన నివారణకు 35శాతం బ్లీచింగ్ పొడిని ఎకరాకు 4కిలోలు చొప్పున వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మేకల రమేష్, నల్లమోతు రవి, నల్లమోతు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు ఎక్కువ బడ్జెట్ కేటాయించాలి

*కామేపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*
వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కామేపల్లి తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు వినతిపత్రంను అందజేశారు.అనంతరంవారు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో రూ.2.64లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని, సంవత్సరానికి 200ల రోజులు పని దినాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ



కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, షేక్ హుస్సేన్, ఏర్పుల శాంతయ్య, ఏనూటి రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ రైతుకు ఆదాయం చేరే విధంగా ప్రణాళిక





**పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన మంత్రి తుమ్మల**

**హార్టికల్చర్ హబ్‌గా గుర్తింపునకు కృషి**

**పామాయిల్ సాగు విస్తరణకు చర్యలు**

**రాష్ట్రంలో మరో ఐదు ఫ్యాక్టరీలు**

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

దమ్మపేట/దమ్మపేట రూరల్, జనవరి 29 ప్రభాతవార్త: మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీని, పవర్ ప్లాంట్ పనులను, అదనపు పామాయిల్ కర్మాగార నిర్మాణం, ఉత్పత్తి తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో తుమ్మల మాట్లాడుతూ అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంతో ఉభయ రాష్ట్రాలకు చెందిన రైతులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. దివంగత ఎన్‌టిఆర్ ఆనాడు నాటిన పామాయిల్ మొక్కలు నేడు రైతులకు శిరులు పండిస్తున్నాయని అన్నారు. గతంలో గల ఫ్యాక్టరీ వలన మనకు ఓఆఆర్ శాతం తగ్గి ఫ్రూట్ ధర రాకపోవడం జరిగేదన్నారు. అప్పారావుపేట కర్మాగారాన్ని అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానంతో దాదాపు రూ.100కోట్లతో నిర్మించుకున్న తరువాత ఆయిల్‌శాతం పెరిగి రైతుకు టన్నుధర పెరగడంతో పామాయిల్ సాగు లాభదాయకంగా ఉండిందన్నారు. దీంతో రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తరణకు అవకాశం వచ్చిందన్నారు. ఇందులో భాగంగా ఈ ఫ్యాక్టరీని ఇంకా అభివృద్ధి చేసేందుకు గాను పవర్‌ప్లాంట్ నిర్మిస్తుండగా ఆ ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థాలను రీసైకలింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో బయటకు పోయి కలుషితం కాకుండా రూ.30కోట్లతో రీసైక్లింగ్ విధానం ద్వారా వ్యర్థాలను నీటిగా మార్చి ఆ నీటిని మరలా ఫ్యాక్టరీకే వాడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా వచ్చే పౌడర్‌ను కాటిల్‌ఫీడ్ తయారు చేసిన వాటిని పశువులతో కలిపి ఇవ్వడం ద్వారా పాల ఉత్పత్తి పెరగడంతో పాటు ఫాట్ కంటెంట్ పెరుగుతుందన్నారు. ఇలా వచ్చే లాభాలను రైతులకు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత పామాయిల్ గెలల డిమాండ్‌కు అనుగుణంగా 60టన్నుల సామర్థం నుండి మరో 30టన్నులు పెంచుతూ మొత్తం 90టన్నుల సామర్థ్యం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రానున్న సీజన్ నాటికి ఫ్యాక్టరీ అందుబాటులో ఉంటుందన్నారు. ఇంకా రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్రంలో మరో 5 పామాయిల్ కర్మాగారాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయా ప్రాంతాల్లో పంటక్రాఫ్‌కు వచ్చేనాటికి వాటిని ఆయిల్‌ఫెడ్ పూర్తిచేస్తుందన్నారు. ఇంకా ప్రైవేట్ కంపెనీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇసు ్డగా అవి రైతులకు అందించే సేవలను బట్టి ప్రభుత్వం వాటిని కొనసాగించనుందన్నారు. తెలంగాణ అన్ని జిల్లాల్లో పామాయిల్ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందగా ఇందులో భాగంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధావోస్ వెళ్ళి కొన్ని కంపెనీలను సంప్రదించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మన ప్రాంతంలోనే గాద్రేజ్ కంపెనీతో పామాయిల్ సీడ్ డవలప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు అడుగులు ముందుకు వేస్తుందన్నారు. రానున్న కాలంలో సీడ్ కూడా మనకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఇలా పామాయిల్ రైతుకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. అయితే కేంద్రప్రభుత్వం ఆయిల్‌దిగుబడి సుంఖం జీరో చేయడంతో ధరలు పడిపోయాయని అయినప్పటికీ రైతులు పంటలను కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రా రాష్ట్రాల రైతులతో కలిసి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి టన్నుకు రూ.18వేలు గిట్టుబాటు ధర కల్పించేలా మూడు రాష్ట్రాల రైతుల తరపున కేంద్రంపై పోరాడనున్నట్లు తెలిపారు. మండలంలోని అప్పారావుపేట స్వంత మెటీరియల్‌తోనే విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఇప్పటికే పలు రకాల ఉద్యాన పంటలు ఈ ప్రాంతంలో సాగు అవుతున్న క్రమంలో ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

అంతే కాకుండా అప్పారావుపేట కర్మాగారం రాష్ట్రంలో ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామ చంద్రప్రసాద్, సుధాకర్, ఆయిల్‌ఫెడ్ డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ, అప్పారావుపేట, అశ్వారావుపేట పామాయిల్ కార్మాగారాల మేనేజర్‌లు కళ్యాణ్, శ్రీకాంత్, తహశీల్దార్ ముజాహిద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, కొయ్యల అచ్యుతరావు, కెవి, యుగంధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో 3న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**-హాజరుకాకున్న మాజీ మంత్రి హరీష్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 : పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని వచ్చే నెల 3న మణుగూరులో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హాజరుకానున్నారు. పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్‌రావు రానున్న పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. తొలుత వచ్చే నెల 3న హరీష్‌రావు భద్రాచలంలో జరిగే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మణుగూరులో జరిగే నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**సత్వర చర్యలకు కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు**

ఖమ్మం,జనవరి 29, ప్రభాతవార్త :






ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా అధికారులను సో మవారం ఆదేశి ంచారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం "గ్రీవెన్‌సడే"లో అర్జీ దారుల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించారు. పెనుబల్లి మండలం లంకపల్లికి చెందిన మనికల గోపాలరావు, లంకపల్లి రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 321/ఈలో ఎ. 2.08గుంటలకు సంబంధించి 0.18 గుంటల మిస్సింగ్ సర్వే నెంబరుకు సంబంధించి మ్యుటేషన్ సమస్యకు పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన బుత్తుల వినయ్ తాను వికలాంగుడునని, తన తల్లిదండ్రుల చాలా పేదవారని అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని, తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం అదను కలెక్టర్‌కు సూచించారు. చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామ ఉప సర్పంచ్ తేలుకుంట్ల వెంకటశ్రీనివాసరావు, తమ గ్రామమునకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఆర్ ఆర్టీసీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, వివిధ శాఖల జిల్లా అదికారులు, తదితరులు "గ్రీవెన్స్ డే"లో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**





కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల నుంచి ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ధరఖాస్తు దారులకు నోటీసు జారీ చేయాలని అన్నారు. ఆ నోటీసులో ఏడు రోజుల్లోగా జారీ చేసిన నోటీసు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.